18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

శుక్రవారం 13 సెప్టెంబరు 2024 | పేజీలు 8



### ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే

# కూటమి ప్రభుత్వం లక్ష్యం

**న్యూ సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**

**ప్రయాణికుల సౌకర్యార్థం అద్దంకి నుండి హైదరాబాద్ కు రెండు సర్వీసులు**

**త్వరలో గ్రామీణ ప్రాంత బస్సు సర్వీసులు పునరుద్ధరణ**

**అద్దంకి, మేజర్‌న్యూస్:**

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.అద్దంకి డిపో లో న్యూ సూపర్ లగ్జరీ బస్సులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అద్దంకి నుండి హైదరాబాద్‌కు రెండు సర్వీసులు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏపీఎస్‌ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యమైందని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజలు సుఖవంతంగా ప్రయాణించేందుకు ఆర్టీసీ నూతన బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 13లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులకు బదులుగా కొత్త బస్సులు అందించడం జరుగుతుందని, ఆర్టీసీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అద్దంకి డిపో నుండి హైదరాబాదు మరియు బెంగుళూరు వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణించేందుకు అనువుగా అద్దంకి డిపోకు మరో 10 కొత్త బస్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలో రాష్ట్రం మొత్తం మీద 1500 బస్సులు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణాల్లో విద్యను అభ్యసించే గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని, విద్యార్థులకు మరియు ప్రజలకు బస్సు సేవలు త్వరలో పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో మిగతా 3లో...

### వరద బాధితులకు మెప్మా మహిళలు

# రూ 11,02,450 విరాళం

**- ఎమ్మెల్యే దామచర్లకు చెక్కు అందజేసిన మహిళలు -**



**ఒంగోలు, మేజర్‌న్యూస్:** వరద బాధితుల సహాయార్థం మెప్మా మహిళాలు రూ 11,02,450 విరాళం ఇవ్వడం అభినందనీయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. గురువారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో దామచర్లను కలిసి చెక్కును అందజేశారు. ఈ నిధులు సభ్యులు నుండి ఎస్‌హెచ్‌జిలు, స్లం సమాఖ్యలుకు, అక్కడ నుండి పట్టణ సమాఖ్యలకు జమ చేసిన మొత్తం విరాళం రూ 11,02,450 ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్‌కు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ చేతులు మీదగా మిగతా 3లో...


# వర్షపు నీటిని ఒడిసి పడుదాం

**భూగర్భ జల పెంపులో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి**

**జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపు**



**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో భూగర్భ నీటిమట్టం పెంచడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లాలో భూగర్భ వనరుల పరిస్థితిపై గురువారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని భూగర్భ వనరుల పరిస్థితిపై ఆ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకు వివరించారు. జిల్లాలో 57 గ్రామాలలో పరిమితికి మించి భూగర్భ జలాలను వినియోగించిన్నట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అక్టోబర్, నవంబర్ నెలలలో జిల్లాలో కురిసే వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ నీటిమట్టం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ దిశగా ఇప్పటికే 14 గ్రామాలకు సంబంధించి రూపొందించిన వాటర్ బడ్జెట్ ప్రణాళికను ప్రజలకు వివరించాలని చెప్పారు. ఇందులో భాగంగా వచ్చేవారం సంబంధిత గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి స్థానికులకు ఆ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు ప్రస్తావించిన స్థానిక అవసరాలను కూడా ఈ ప్రణాళికలో భాగం చేసి ఆ దిశగా భూగర్భ నీటిమట్టం పెరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పరిమితికి మించి భూగర్భ నీటిని వినియోగించిన 57 గ్రామాలున్న సంబంధిత ఎనిమిది మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలోనూ నీటిమట్టం పెరిగేలా వాటర్ బడ్జెట్ రూపొందించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా ఇరిగేషన్, ఆర్. డబ్ల్యు.ఎస్, మైక్రో ఇరిగేషన్, డ్వామా, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు సమన్వయంతో మిగతా 3లో...






చంద్రబాబు సేవలు మరువలేనివి 8లో...



సీతారాం ఏచూరి మరణం సిపిఎంకి తీరని లోటు 3లో...

# సంపూర్ణ ఆరోగ్యానికి ఒక మాత్ర: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: నులుపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం ఈనెల 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నులుపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమంపై గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నులుపురుగుల మాత్రలు పంపిణీ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రధానంగా చేతులు శుభ్రపరచుకోవడంపై చిన్నారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా మాత్రలు వేసుకోవాల్సి ఉంద న్నారు. వారిని ఆరోగ్యంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో 62,729 మంది ప్రీస్కూల్ విద్యార్థులు ఉన్నారని తప్పని సరిగా మాత్రలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఈ కార్యక్రమం జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవా లన్నారు. క్షేత్రస్థాయిలో ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. 17వ తేదీన నాటికి లక్ష్యం మేరకు మాత్రలు పంపిణీ జరగాల న్నారు. మిగిలిన వారిని గుర్తించి ఈనెల 25వ తేదీన అందిం చాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై నిర్లి ప్తత ఉండరాదని ఆయన పలు సూచించారు.ఈ సమా వేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా వెంకటేశ్వర్లు, డీఈవో నారాయణ, ఆర్ ఐ ఓ ఎర్ర య్య, మండల, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి క్యాన్సర్ చికిత్సకు తెన్నేటి చొరవ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్ట్ పురంకు చెందిన గాజుల సునీల్ కుమార్తె సుష్మ శ్రీ కాన్సర్ తో బాధపడుతున్న విషయం వారు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి తగు సహాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన కృష్ణప్రసాద్ ఆ చిన్నారి వైద్య పరీక్షల రిపోర్టులు వారి ఆర్థిక పరిస్థితి గురుంచి వివరిస్తూ ప్రధానమంత్రి పేషీకి అర్జీ పెట్టారు. చిన్నారి రిపోర్ట్ లు పరిశీలించిన వారు తక్షణమే ఆ చిన్నారికి చెన్నై కాన్సర్ ఇన్సిట్యూట్ లో చికిత్స అందించాలని అందుకు అయ్యే ఖర్చు ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి విడుదల చేయడం జరుగుతుంది అని వివరిస్తూ గురువారం అందుకు సంబంధించిన లెటర్ ను ఎంపీ కార్యాలయానికి చిన్నారి కుటుంబ సభ్యులకు పంపించారు. ఈ సందర్భంగా ఆ చిన్నారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా దయనీయ పరిస్థితి గురుంచి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి చికిత్స కు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఏచూరి మరణం దేశానికి తీరని లోటు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సీనియర్ పార్లమెంటు సభ్యులు, కమ్యూనిస్టు పార్టీ నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరని లోటని ప్రొఫెసర్ విశ్వనాథం పేర్కొన్నారు.సీతారాం ఏచూరి మరణం పట్లఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన ఆంధ్ర రాష్ట్రంలోని కాకినాడకు చెందిన ఏచూరి 1952లో జన్మించారని తెలిపారు. విద్యాభ్యాసం అనంతరం,ఎస్ఎఫ్ఐ లో చేరారన్నారు.1975లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న ఏచూరి,కమ్యూనిస్టు పార్టీ యోధుడుగా దేశ ప్రజల పక్షంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సీతారాం ఏచూరి మరణం పట్ల వివిధ పార్టీల నాయకులు, రాజకీయ పక్షాలు ఈ సందర్భంగా తమ సంతాపాన్ని వెలుబుచ్చాయి.

## వరద బాధితులకు సాయం అందించిన స్టువర్టుపురం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామ అభివృద్ధి, సంక్షేమ కమిటి నుండి కొల్లూరి, బట్టిప్రోలు వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో దుపట్లు, చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో స్టువర్టుపురం గ్రామ అభివృద్ధి, సంక్షేమ కమిటి నాయకులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వం తరపున పని చేయుటకు అత్యంత నైపుణ్యం కలిగిన ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్ లకు రోజు వారి వేతనం 1000 రూపాయలు, అదనంగా నిర్వహించిన పనికి ధరల పట్టిక అనుసరించి వేతనం చెల్లించెదరు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కృష్ణాజిల్లా. కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూ కి హాజరవ్వాలని కోరారు. బాపట్ల జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ. హాజర య్యా అభ్యర్థులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్స్ వివరాలు

1. ఆధార్ కార్డ్
2. పాన్ కార్డ్
3. సర్టిఫికేట్/స్కిల్ సర్టిఫికేట్/లేబర్ సర్టిఫికేట్/ఇశ్రామ్ కార్డ్
4. పాస్ పోర్ట్ ఫోటో

గమనిక: సొంత టూల్ కిట్ కలిగి ఉండాలి.
ఇంటర్వ్యూకు తక్షణమే సంప్రదించగలరు

**అడ్రస్**
కలెక్టరేట్ కార్యాలయం నందు
ఆడిట్ ఆఫీస్ ప్రక్కన, నైపుణ్యం అభివృద్ధి కార్యాలయం బాపట్ల
ఫోన్ : (091 89788 86348 రవి కిరణ్)
ఫోన్ :(091 85559 01198 నాగ వెంకట్ )

# డిప్యూటీ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ సూర్యలంక మెరైన్ స్టేషన్ సందర్శన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ కు సాధారణ సందర్శన నిమిత్తం విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే బాలరాజు. తదుపరి స్టేషన్ రికార్డ్స్ ను తనిఖీ చేసి సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యల ను పరిష్కారం చేయు దిశగా, సూర్యలంక బీచ్ వద్ద వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయు ప్రదేశాలను పరిశీలించి వారికి తగు సూచనలు చేసి అక్కడి నుండి గ్రామ సందర్శనలో భాగంగా ఆదర్శనగర్ గ్రామ ప్రజలతో/ మత్స్యకారులతో సముద్రతీర ప్రాంత భద్రత సమాచారం, ఉగ్రవాదులు, వేటకు వెళ్ళు సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు అనుమానిత వ్యక్తుల సమాచారం, ఉన్న యడల కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, సూర్యలంక వారికి తెలియచేయ వలసి నదిగా అన్నారు.నిజాంపట్నం ఇన్స్పెక్టర్ సురేష్ కుమా ర్, సూర్య లంక ఎస్. ఐ శ్రీనివాసరావు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ప్రజలక్షేమం, అభివృద్ధి ప్రధాని లక్ష్యం: అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా 70 సంవత్సరాలు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచితంగా ఆరోగ్య బీమా కల్పిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ హర్షిస్తున్నారని తెలిపారు ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ తో ఫోన్లో ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం విస్తరిస్తూ 70 ఏళ్ల పైబడిన వారందరికీ రూ.5 లక్షలు ఉచిత ఆరోగ్య బీమాను ఇవ్వడం ద్వారా ఎంతో మంది వయోధికులకు ప్రయోజనం కలుగుతుంది. వృద్ధాప్యం వల్ల వచ్చే ఆరోగ్యపరమైన సమస్యలను అధిగమించడానికి ఖర్చులు పెరుగుతున్నా యనే ఆందోళన చాలా కుటుంబా లలో ఉంటుంది. ఈ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూత న పథకం ద్వారా అధి గమించ వ చ్చు. సామా జిక, ఆర్థిక తారత మ్యా లకు తావు లేకుండా ఉచిత ఆరోగ్య బీమా ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి ఇవ్వాలనే ఉదా త్తమైన పథకాన్ని ప్రవేశ పెడు తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.ఈ పథకం ద్వారా కేంద్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం దేశ ప్రజల క్షేమాన్ని, అభివృద్ధిని ఎల్లవేళలా ఆకాంక్షిస్తుందని మరోమారు వెల్లడించన్నారు.

# వరద బాధితులకు సినీ దర్శకులు దిలీప్ రాజా సాయం



రేపల్లే, మేజర్‌న్యూస్: భారీవర్షాలకు నిరాశ్రయులైన బేతపూడి గ్రామ పొలిమేరల్లో నివశిస్తున్న నిరుపేద గిరిజనులకు సినీ దర్శకుడు దిలీప్ రాజా గురువారం నిద్రించడానికి చాపలు,ఆహారపొట్లాలు,మినరల్ వాటర్ బాటిల్స్ ను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మీడియతో మాట్లాడుతూ పాములపుట్టల ప్రక్కన,కాలువ గట్లుపైన, చెట్లకింద జీవిస్తున్న యానాది సామాజిక వర్గానికి మానవతాదృక్పదంతో తనకున్నదాంట్లో సాయం చెయ్యడానికి బేతపూడి గ్రామానికి వచ్చినట్లు తెలిపారు.గతంలో ఇదే సామాజికవర్గానికి చెందిన చంద్రయ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా తానే స్వయంగా వచ్చి చంద్రయ్యకు తెనాలి హాస్పిటల్లో చికిత్స చేపించనని గుర్తు చేశారు.అయినప్పటికీ దురదృష్టవశాత్తు చంద్రయ్య అనారోగ్యంతో మరణించినట్లుగా ఇక్కడ గిరిజనులు తెలిపారని ఆయన విచారం వ్యక్తం చేశారు .కాగా చంద్రయ్య మృతికి సంతాపంగా పాస్టర్ యాకోబుతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు దిలీప్ రాజా చెప్పారు."ఫర్ ది లీస్ట్ ఆఫ్ దెమ్ " నినాదంతో సమాజంలో దయనీయ పరిస్థితిలో జీవిస్తున్న నిరుపేదలైన యానాది సామాజికవర్గానికి తెనాలి,కొలకలూరు,,బాపట్ల గ్రామాల్లో తాము సేవలందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమ%ి%లో మాజీ కౌన్సిలర్ జాలకంటి బుజ్జిబాబు,మాజీ సర్పంచ్ ఇంటూరి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీల్లో ప్రథమ స్థానంలో కళాశాల విద్యార్థులు



నగరం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు నిరంతరం కష్టపడుతూ శారీరక, మానసికంగా దృఢంగా ఉండాలని, అప్పుడే ఫలితం దానంతట అదే వస్తుంని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. గురువారం జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం పొందినందున కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ చక్కని ప్రణాళికతోపాటు కఠిన శ్రమ, అంకితభావం కలిగివున్నట్లయితే విజేతలుగా నిలుస్తారన్నారు. కళాశాల విద్యార్థి (బిఏ ఫైనల్) బుర్ర నాగతేజస్విని 10కె వాకింగ్ డిస్కస్ త్రోలో ప్రథమ స్థానం పొందగా, మరో విద్యార్థి (ద్వితీయ సీబీజడ్) దాసరి నాగజ్యోతి లాంగ్‌జంప్, 1500 మీటర్ల పోటీలో మొదటి స్థానం సాధించారు. ఈ నెల 14-16 తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించే రాష్ట్ర అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్‌కు ఎంపికైనట్లు అకడమిక్ డైరెక్టర్ ప్రొఫె. సర్ వి. వెంకటేశ్వర్రావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దుండివారిపాలెం పంచాయితీ బిడారుదిబ్బ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో పోషకహార మాసోత్సవాలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా బాపట్ల ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మి పార్వతి పాల్గొన్నారు.గర్భవతులు ,బాలింతలకు 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న చిరుదాన్యాలు , పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో బుద్దాం సెక్టారు సూపర్వైజర్ సౌజన్య,ఎంపీపీ స్కూల్ టీచర్ షేక్ సైదాబి, ఎం ఎల్ హెచ్ పి షైని, మందపాటి చిట్టిబాబు, అంగన వాడి కార్యకర్తలు కె. రమాదేవి డి. రమాదేవి వై. రాజకుమారి తదితరులు పాల్గొన్నారు

## గుంతలకు మరమ్మత్తులు చేసిన టీడీపీ నాయకులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంలోని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి సీనియర్ నాయకురాలు పరిశ ఇందిరా చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దిండి పంచాయితీ నర్రావారిపాలెం సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు కోతకు గురై గుంతలు ఏర్పడడంతో ఆ రహదారి నుండి అనేక ప్రాంతాల ప్రజలు ప్రయాణించే వాహనాలు, పాదచారులు, ప్రమాదలకు గురికాకుండా పెద్ద పెద్ద గుంతలు కోతకు గురైన ప్రదేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు ఇందిరా కుమారుడు పరశా నాగ కిషోర్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డుకు పడిన గుంతలను పూడ్చి అంతేకాక స్థానిక సమస్యలు దిండి బీచ్ కి వెళ్లే రహదారి కూడా అక్కడక్కడ మరమ్మతుల సమస్యలు ఉండటంతో మట్టితో సదును చేసి సమస్య పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు శొంటి యానాది, కన్నేటి ముసలయ్య, పరిశ రాముడు, గూడుపల్లి నాగరాజు పాల్గొన్నారు.





# ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)అద్దంకి ఆర్టీసీ డిపోను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో అద్దంకి డిపోకు ఎలక్ట్రిక్‌బస్సులు తీసుకు రానున్నామని, డిపోను ఆదర్శ డిపోగా తీర్చి దిద్దడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్య క్రమంలో బాపట్ల రీజనల్ మేనేజర్ రవికాంత్, ఈడి ఇన్చార్జి విజయారత్నం, అద్దంకి డిపో మేనేజర్ రామ్మోహన్‌రావు, సిబ్బంది, తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం సిపిఎంకి తీరని లోటు



**- జిల్లా కమిటీ ఘన నివాళి,**
**నేడు జిల్లావ్యాప్తంగా సంతాప సభలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు సుందరయ్య భవన్లో గురువారం సాయంత్రం సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు వైసిద్దయ్య మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ ఓ యోధుని కోల్పోయిందని, ప్రజా సమస్యలపై నినదించిన పీతారం ఏచూరి గళం మూగబోయిందన్నారు. దేశ, విదేశాలలో విదేశాంగ విధానాలపై ఆయన గళం వినిపించారన్నారు. రాజ్యసభ సభ్యునిగా ప్రజా సమస్యలను సీతారాం ఏచూరి చర్చించి. పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని కుటుయి సభ్యు లకు ప్రగాఢ సాసుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, ఎస్కే మాబు చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు ప్రజా సంఘాల నాయ కులు సెంటర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు జిల్లావ్యాప్తంగా సంతాప సభలు...**

సిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం సంతాప సభలు జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. శుక్రవారం సిపిఎం జెండాలను అవనతం చేసి అన్ని మండల కేంద్రాల్లో సంతాప సభలు నిర్వహించాలన్నారు. ఒంగోలు సుందరయ్య భవన్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే సీతారాం ఏచేర్ సంతాప సభలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

# మొక్కల పెంపకం జీవకోటికి ప్రాణాదారం: డీన్ డాక్టర్ సోమ శేఖర



ఒంగోలు, మేజర్‌న్యూస్: మొక్కలు జీవకోటికి ప్రాణ వాయువును అందిస్తాయని, చెట్లను పెంచడం ద్వారా జీవనోపాదులకు ఎంతో మేలు జరుగు తుందని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం సిడిసి డీన్ డాక్టర్ జి.సోమ శేఖర అన్నారు. గురువారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో పరిపాలనా భవనం ముందు ఎన్.ఎన్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి సిడిసి డాక్టర్ సోమ శేఖర ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవాళికి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపట్టిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కే.పవన్ కళ్యాణ్ తదితరుల పిలుపు మేరకు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ఆంధ్రకేసరి యూనివర్శిటీలో కూడా నిరాటంకంగా చేపడు తున్నామనీ, పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేయడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, కాలుష్య నివారణతో బాటు, ప్రాణవాయువును అందించడం, అధిక పరిమాణంలో వర్షాలు కురిపించడం వల్ల చెట్లు ప్రస్తుత కాలానికే కాకుండా, భావి తరాలకు కూడా ఎంతగానో ఉపయోగ పడతాయని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ పేర్కొన్నారు. యూనివర్శిటీ కళాశాల సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు, ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్. శ్రీనివాస్, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్వేత ఐలమ్మ నియామకం హర్షణీయం :దేవలూటి శంకర్



పొదిలి, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ వారసురాలైన శ్వేత ఐలమ్మను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్టాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కోఠి మహిళా యూనివర్సిటీకి తెలంగాణ తల్లి వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ ప్రభు త్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నతమైన స్థానంలో శ్వేత ఐలమ్మ ఉండాలని ఆకాంక్షించారు. ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు అమానుషం

**రాజశేఖర్‌ను పరామర్శించిన కిరణ్ కుమార్‌రెడ్డి బృందం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు జరగడం సిగ్గు చేటని, భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వ తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు కిరన్ కుమార్‌రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి పోలిశెట్టి రాజశేఖర్‌పై జరిగిన దాడిని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా శాఖ తీవ్రంగా ఖండించారు. గురువారం జిల్లా అధ్యక్షులు కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వర కుమార్, భాను రంగారెడ్డి యాదవ్, రామ్మోహన్రావు శ్రీనివాసరావు, మసూద్‌అలీ తదితరులు ఒంగోలులోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలిశెట్టి రాజశేఖర్ పరామర్శించారు.

# వర్షపు నీటిని ఒడిసి పడుదాం

(మొదటిపేజీ తరువాయి)

పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంపై వీడియోల ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కూడా కల్పించాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విద్యాసాగర్, డి.ఆర్.డి.ఏ.పి.డి వసుంధర, ఏపిఎంఐపి పి.డి. పి.వి. రమణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, డ్వామా ఏపీడీ వండర్ మాన్, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ. కె. మురళీధర్ రావు, ఇరిగేషన్ అధికారులు, రిలయన్స్, సార్డ్స్, ఎఫర్ట్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు మెప్మా మహిళలు రూ 11,02,450 విరాళం

(మొదటిపేజీ తరువాయి)

పంపడం జరిగిందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టీ. రవికుమార్ తెలిపారు. ఒంగోలు - 6,40,000, మార్కాపురం - 1,50,000, కనిగిరి - 1,02,000, చీమకుర్తి - 92,150, గిద్దలూరు - 68,300, దర్శి - 50,000, మొత్తం - 11,02,450 రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ ద్వారా చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌కు జమ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడసుజాత, కార్పొరేటర్లు, అంబటి ప్రసాద్, శాండిల్, మాల్యాద్రి పలువురు కార్పొరేటర్స్, మెప్మా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు, సీ. అకౌంటెంట్ దుర్గా భవాని, సీ.స డేవిడ్ వినీల్, సిటీ మిషన్ మేనేజర్ డి. చిన కొండయ్య, సీఓలు రమణమ్మ, రాజేశ్వరి, రూపాలక్ష్మి, మరియమ్మ, రవీందర్, సుబ్బారావు, మాధవీ, సుజారాణి, మైమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి వైసిపి కార్పొరేటర్ గురవయ్య

**ఎమ్మెల్యే దామచర్ల సమక్షంలో పార్టీ తీర్థం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: 49వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య తెలుగు దేశం పార్టీలోకి చేరారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధి కోసం పార్టీలోకి రావడం సంతోషం అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఇబ్బంది లేకుండా అందరిని కలుపుకొని వెళ్తామని పేర్కొన్నారు.

# 14న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి


**- ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు డిస్పొజల్ అయ్యేలా కృషి చెయ్యాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ల పరిధిలోని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, భూతగాదాలు, మోటార్ బైక్ యాక్సిడెంట్, చిట్ ఫండ్ వంటి కేసులు మరియు ఇతర కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, కేసుల పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గమని కక్షిదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వివిధ సందర్భలలో పరస్పరం కేసులు పెట్టుకున్న ఇరు వర్గాల వారు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి ధనం మరియు సమయాన్ని వృథా అవ్వకుండా పరస్పర అంగీకారంతో రాజీ చేసుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా కల్పించబడి ఉందని, కక్షిదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఎస్పీ తెలియజేశారు.

## వరద బాధితులకు లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ లక్ష విరాళం



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాకు లయన్స్ క్లబ్ మెంబర్, రెడ్ క్రాస్ ఎంసి మెంబర్ మంగ ళగిరి నరసింహారావు, లయన్స్ క్లబ్ మెంబర్ షేక్ మహ బూబ్ కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌కి లక్ష రూపాయలు డిడి తీసి గురువారం ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను కలిసి స్వయంగా అందచేశారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం గొప్ప పుణ్యకార్యమని వీరిని కలెక్టర్ అభినందించారు.

## ప్రకాశంలో కాంగ్రెస్‌కి పూర్వ వైభవం తీసుకరాండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా షేక్ సైదా నియామకాన్ని అందుకున్నారు. గురువారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్లో పిసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డితో ప్రకాశం నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదగా షేక్ సైదా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా షర్మిల దృష్టికి జిల్లాలో పలు ముఖ్యమైన సమస్యలను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలపర్తి విజేష్ రాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయం చేసేందుకు ముందుకొచ్చిన అసిస్ట్ ఇండియా ఫౌండేషన్



బాపట్ల, మేజర్‌న్యూస్: వరద బాధితులకు మీ వంతు సహకారం అందించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. అసిస్ట్ (బిల్డింగ్ రూరల్ ఇండియా) సంస్థ ప్రతినిధులు గురువారం కలెక్టరేట్ కు చేరుకుని కలెక్టర్ తో చర్చించారు. వరద విపత్తులో నష్టపోయిన కుటుంబాలకు సహాయం చేయడానికి ముందుకు రావడం శుభ పరిణామమని కలెక్టర్ చెప్పారు.38 సంవత్సరాలకు పైగా బాపట్ల జిల్లాలో వివిధ రకాల సమాజ అభివృద్ధి కార్యక్రమాలను సంస్థ నిర్వహిస్తోందని సంస్థ అసోసియేట్ ప్రెసిడెంట్ జాస్తి హరీష్ తెలిపారు. రాష్ట్రంలోని 75,000 కుటుంబాల వరద బాధితులకు సహాయ కిట్‌లను అందించాలని ఫీడింగ్ ఇండియాను అభ్యర్థించామన్నారు. బాపట్ల జిల్లాలో నష్టపోయిన వారి కుటుంబాల వివరాలతో సిఫార్సు లేఖను పంపాలన్నారు. 25,000 కిట్‌లను జిల్లాలో అందిస్తూ ప్రారంభించడానికి అనుమతివ్వాలని కోరారు. రిలీఫ్ కిట్‌లో పొడి రేషన్ బియ్యం, ఎర్ర పప్పు, వంట నూనె మరియు ఇతర వస్తువులు ఉంటాయన్నారు. ఇప్పటికే వివిధ ప్రాజెక్టులలో పిల్లలకు ఆహారం అందించడం కోసం ఫీడింగ్ ఇండియా, జుమోటో గివ్ బ్యాక్ భాగస్వామ్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరం పరిశుభ్ర జీవనం-స్వచ్ఛ భారత్‌తో నవశకం

బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛ భారత్ దివాస్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి తెలిపారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు చేపట్టే కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ



విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. బాగా పని చేస్తున్న కార్మికులను గుర్తించి అక్టోబర్ రెండో తేదీన అవార్డులు ప్రదానం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ దివాస్ లో భాగంగా స్వచ్ఛత మైన్ జన్ భాగీదారి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొండయ్యపై తప్పుడు రాతలు రాస్తే ఊరుకోం

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యపై వైసీపీ నాయకులు విపక్ష మీడియా ద్వారా తప్పుడు కథనాలు ప్రచురించి నియోజక వర్గంలో ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అందుకు సహకరిస్తున్న విపక్ష పత్రికను తెలుగుదేశం నాయ కులు, జనసేన కూటమి నాయకులు హెచ్చరించారు. మండలంలోని పందిళ్ళపల్లిలో టీడీపీ మండల అధ్యక్షులు బొగ్గుల పార్థసారధి నివాసంలో గురువారం ఉద్యోగుల బదిలీల్లో ఎమ్మెల్యే కొండయ్య డబ్బులు తీసుకున్నారని విపక్ష పత్రికలో ప్రచురించిన డబ్బు కొట్టు- బదిలీ పట్టు అనే కథనాన్ని కూటమి నాయకు లు పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఖండించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ, జనసేన నాయకులు మాట్లాడుతూ, చీరాల ఎమ్మెల్యే కొండ య్యపై ఓ పత్రికలో



నిరాధార నిందారోపణలతో కథనం ప్రచురించడాన్ని ఖండిస్తున్నామని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఎమ్మెల్యేపై బురదజల్లే కథనాలు ప్రచురించడం సరికాదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు మాజీ సీఎం జగన్మోహనరెడ్డి అసత్య కథ నాలు ప్రచురించే పత్రికలపై చర్యలు తీసుకుంటా మని, కేసులు పెడతామన్నారన్నారు. మరి అదే వైసీపీ పత్రికలో తప్పుడు కథనాలు ప్రచురించినందుకు ఆయన చూపిన మార్గంలోనే నిందారోపణ కథనాలు ప్రచురించినందుకు ఖండించడంతో పాటు ఇలాంటి తప్పుడు కథనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో వేటపాలెం మండల టీడీపీ అధ్యక్షు లు బొగ్గుల పార్థసారధి, ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాసిక వీరభద్రయ్య, తెలుగు యువత మండల అధ్యక్షులు వెంగళ భరత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చప్పిడి వెంకట్రావు, ఉపాధ్యక్షులు పేరి శెట్ల శ్రీహరి, గుత్తి ప్రసాద్, గ్రామ అధ్యక్షులు పేరిశెట్ల బాలచంద్ర, ఉమ్మిటి శంకరరావు, గొర్ల రాముడు, మహిళా నాయకులు యర్రా శివనాగ మల్లేశ్వరి, బుర్రా కవిత, బుద్ధి మల్లేశ్వరి, పింజ్ల వెంకట సుబ్బారావు, మా చర్ల సాంబశివరావు, జనసేన నాయకులు ఆర్‌కె. నాయుడు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంకు ప్రాధాన్యం ఇవ్వాలి: ప్రాజెక్ట్ మేనేజర్ వరగాని వాణిశ్రీ

బల్లికురవ, మేజర్‌న్యూస్: వాతావరణం కాలుష్యాన్ని నివారిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ నాణ్యమైన దిగుబడులు సాధించడమే సేంద్రియ వ్యవసాయ ముఖ్య ఉద్దేశమని ప్రకృతి వ్యవసాయ రంగ ప్రాజెక్ట్ మేనేజర్ వరగాని వాణిశ్రీ అన్నారు. గురువారం మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామ పంచాయతీలో కొణిదెన యూనిట్ ఐసిఆర్‌పిలతో ఆమె కలిసి వ్యవసాయానికి సంబంధించిన పలు రకాల కషాయాలు తయారు చేశారు. అనంతరం ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువులతో పాటు నాణ్యమైన విత్తనాల ఎంపిక చాలా ముఖ్యమని, రోగాలను తట్టుకుని శక్తి గల మెరుగైన విత్తనాలను ఎంపిక



చేసుకోవడం వల్ల రైతులకు అన్ని విధాలా ప్రయోజనం ఉంటుందన్నారు. సరైన సమయంలో విత్తనాలు వేసుకోవడం, సక్రమ నీటి యాజమాన్యం, సమగ్ర పోషక యాజమాన్యం అంతర పంటల సాగు, పంట మార్పిడి, పురుగుల నివారణకు వృక్ష సంబంధ పదార్థాలు వాడటం వంటి మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా సుస్థిర దిగుబడులు సాధించవచ్చునని రైతులకు సూచించారు.రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించేలా ఐసిఆర్‌పిలు రైతులను చైతన్య పరచాలిన్నారు. వ్యవసాయంలో మేలైన సాగు పద్ధతులు, చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులు, జీవ ఎరువుల వాడకం, వాటి తయారీ తదితర అంశాలను రైతులకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్ యంపి మోహన్, ఎన్‌యాప్ఎ చందన దుర్గ, యంటి వెంకటేశ్వర్లు, యూనిట్ ఇంచార్జ్, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

# కామన్ వెల్త్ క్రీడలకు ఎంపికైన సెయింట్ ఆన్స్ విద్యార్థి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సయ్యద్ ఖాజావలి 2026లో జరగబోయే కామన్వెల్త్ క్రీడల్లో అర్హత సాధించినంచినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సయ్యద్ ఖాజావలిని పూలమాలలు వేసి కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ ఇటీవల జెఎన్టియు కాకినాడ యూనివర్సిటీ ఫార్మేషన్ డే రోజు ఖాజావలిని అప్రిసియేషన్ చేస్తూ ఫర్ఫార్మెన్స్ ఇన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ సయ్యద్ ఖాజావలి ఇటీవల పంజాబ్ రాష్ట్రంలోని పటియాలాలో జరిగిన జాతీయ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో వివిధ విభాగాల్లో రెండు బంగారు, రెండు వెండి మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు. అనంతరం భారతదేశం తరపున యూరప్ లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ వరల్డ్ క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ మాల్టా 2024 పోటీలలో బ్రాంచ్ మెడల్ సాధించి కామన్వెల్త్ క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. అంతరం ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడు




తూ ఖాజావలి చీరాల మండలం ఇపురుపాలెం గ్రామానికి చెందిన వాడిని తను సాధించిన ఈ ఘనత ఎంతో సంతోషదాయమన్నారు. కళాశాల యాజమా న్యం సయ్యద్ ఖాజావలికి 30వేల రూపాయల నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ సి.సుబ్బారావు, మేనేజర్ ఆర్మీ రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గొడ్డలి పోటు రాజకీయం చంద్రబాబు నాయుడుకు చేతకాదు

**జనసేన కార్యదర్శి సోమరౌతు అనూరాధ**

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలందరూ స్వేచ్ఛాయుత జీవితాన్ని కొనసాగిస్తున్నారని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో విశాఖపట్నంలో కరోనా సమయంలో సరైన వసతులు లేవని ప్రశ్నించిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను నానా చిత్రహింసలు పెట్టిన సంఘటన అప్పుడే ఎలా మర్చిపోయారని ఆమె ప్రశ్నించారు. జగన్ ఇప్పుడు దళితులపైన కపట ప్రేమ



చూపడం వింతగా ఉందన్నారు.ఏదో ఉద్ధరిస్తాడనుకుని రాష్ట్ర ప్రజలు 151 సీట్లు ఇస్తే పిచ్చోడి చేతిలో టెంకాయ పెట్టిన విధంగా పరిపాలన సాగించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడన్నారు.ఆనాడు సరైన పాలన అందించలేకపోవడంతోనే ప్రజలందరూ ఛీ కొట్టి 11 సీట్లతో బుద్ధి చెప్పారని,అయినా సిగ్గు రాకపోవడం శోచనీయమన్నారు. 72 సంవత్సరాల వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరద ప్రభావిత ప్రాంతాలలో నిద్రాహారాలు లేక పది రోజుల పాటు అక్కడే ఉండి వరద బాధితులకు సహాయ చర్యల్లో తోడ్పాటు అందిస్తే ఈ దొంగల ముఠా అలాంటి వారిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో బిజెపి వేమూరు మండల అధ్యక్షులు వి సాంబశివరావు,బిజెపి జిల్లా నాయకులు ఎం జనార్దన్ రావు, జన సైనికులు రమేష్,సాయి, వేమూరు నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షులు మురాల వాసుదేవగౌడ్ తదితరులు ఉన్నారు.






# మంత్రి గొట్టిపాటి సమక్షంలో వరద బాధితులకు విరాళాలు

## పంగులూరు వెలుగు సిబ్బంది లక్ష ఆర్థిక సహాయం

పంగులూరు, మేజర్ న్యూస్: విజయవాడ వరద బాధితుల కు సహాయం అందించేందుకు దాతృత్వం తో పలువురు ముందుకు వచ్చి విరాళాలు అందించడం అభినందనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని చందలూరులో వరద బాధితుల సాయం చేసేందుకు పలువురు దాతలు గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విరాళాలు అందజేసి దాతృత్వం చాటుకుంటున్నారు. పంగులూరు మండల వెలుగు సిబ్బంది వివోఏలు తమ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు 1,01,116 రూపాయల చెక్కును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు అందజేశారు. మండలంలోని వివోఏలు వెలుగు సిబ్బంది అందరూ కలిసి అందజేసిన విరాళాలను వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తున్నట్లు ఏపిఎం జ్యోతి ప్రసాద్ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ వెలుగు సిబ్బందిని అభినందించారు. ఇంకొల్లు మండలం గంగవరం గ్రామానికి చెందిన కరి సత్యనారాయణ 50 వేల రూపాయలు, అద్దంకి ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు 20116 రూపాయలు, అద్దంకి పట్టణ అంగనవాడి టీచర్లు 87 వేల రూపాయలు చెక్కులను వరద బాధితుల సహాయార్థం మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు ,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శేఖర్ ,మాజీ జెడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు ,ఓబుల్ రెడ్డి, సుబ్బారావు, అశోక్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాస్ రెడ్డి, ఆది రెడ్డి ,మాజీ సర్పంచ్ ఉన్నం రవి, తెలగతోటి రాధాకృష్ణమూర్తి ,గొట్టిపాటి కాజా స్వామి, మండల సీసీలు,మండల సమాఖ్య అధ్యక్షురాలు, వివోఏలు, మండల సమైక్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.



## ఐ-టీడీపి అధ్యక్షునికి మంత్రి నారా లోకేష్ ప్రశంస

అద్దంకి, మేజర్న్యూస్: సామాజిక మాధ్యామాల వేదికగా కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ.. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించడంలో ప్రధమ స్థానంలో నిలిచిన అద్దంకి ఐటిడిపి నియోజకవర్గ అద్యక్షుడు షేక్ కరిముల్లా కు విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పంపిన అభినందన ప్రశంసా పత్రాన్ని గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఐటిడిపిని మరింత బలోపేతం చేయాలని, వైసిపి చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కరిముల్లా కు సూచించారు.



## 21కోట్లతో 355 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

కొరిశపాడు, మేజర్న్యూస్ : అద్దంకి నియోజకవర్గంలోని ఆయా మండలాల రైతులకు సంబంధించి 1363 నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని, వీటికోసం 21 కోట్ల నిధులతో 355 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం మండలంలోని రావినూతల, కుర్రవానిపాలెం గ్రామాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా 1.82 కోట్లతో కుర్రవానిపాలెం గ్రామానికి సంబంధించి నూతన విద్యుత్‌లైను, రవినూతల సబ్‌స్టేషన్ ఆవరణలో బ్రేకర్ ఏర్పాటుకు సంబంధించిన పనులను మంత్రి పరిశీలించి అధికారులకు పలుసూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఇ.ఇ. నల్లూరి మస్తాన్‌రావు, ఏ.డి. సత్యనారాయణ, ఏ.ఇ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎమ్మెల్యేలకు కేటాయించిన మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో ఎమ్మెల్యే ఇంటూరి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్య రెడ్డి గురువారం సహాయక చర్యలను పర్యవేక్షించారు. కాలనీలో వరదనీరు పూర్తిగా తగ్గిపోవడం,బురద,డ్రైనేజీ కాలువల క్లీనింగ్ పనులను పరిశీలించారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆహారాన్ని పరిశీలించి, నాణ్యత తగ్గకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కూరగాయలు, నిత్యవసర వస్తువులు అందేలా ఇంటింటికి తిరుగుతూ బాధితులతో మాట్లాడుతూ వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మానిటరింగ్ చేస్తుండడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వరద ప్రభావంతో ఎవరెవరు ఎంతెంత నష్టపోయారన్న దానిపై అధికారులు ఇంటింటికి తిరుగుతూ అంచనాలు తయారు చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమకు జరిగిన నష్టాన్ని పూర్తిగా అధికారులకు వివరించాలని బాధితులకు ఎమ్మెల్యే సూచించారు. ఎప్పటికప్పుడు మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని డాక్టర్లకు తెలిపారు. వరద సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి పోలా భాస్కర్, పోలీసు ఉన్న తాధికారులతో ఎమ్మెల్యేలు



మాట్లాడి క్షేత్రస్థాయిలో ఇంకా చేయాల్సిన పనుల గురించి చర్చించారు. నియోజవర్గానికి చెందిన పలువురు టిడిపి నేతలు ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా డిమాండ్లపై ప్రత్యేక దృష్టి

## మంత్రి గొట్టిపాటి

- దేశంలో విద్యుత్ సంస్కరణలను మొదటిగా ప్రారంభించింది చంద్రబాబు
- దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యుత్ శాఖను తీర్చిదిద్దుతామని స్పష్టం
- గత ప్రభుత్వకాలంలో విద్యుత్ శాఖ అస్తవ్యస్తం
- పక్కా ప్రణాళికతో గ్రామాల అభివృద్ధికి కృషి
- రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాల్లో డ్రెయిన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి

అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో విద్యుత్ సరఫరా డిమాండ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలో 5కోట్ల రూపాయల వ్యయంతో హెచ్ వి డి ఎస్ నిధుల ద్వారా మంజూరు చేయబడిన విద్యుత్ కనెక్షన్ల నిర్మాణ పనులు మరియు సబ్ స్టేషన్ ఆవరణలో బ్రేకర్ ఏర్పాటుకు సంభందించిన పనులు మరియు 1.82 కోట్ల వ్యయంతో కుర్రవానిపాలెం గ్రామానికి సంభందించిన నూతన లైన్ పనులను గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ...రైతు సోదరుల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కొరకు రాష్ట్రంలో కొత్తగా 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని అందులో అద్దంకి నియోజకవర్గానికి 1363 కనెక్షన్లు 21కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటి మొత్తం కనెక్షన్లు ఇవ్వడం కొరకు ట్రాన్స్ ఫార్మర్లు 355 అవసరం కాగా గతంలో 85 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.ఇప్పుడు 105 ట్రాన్స్ ఫార్మార్లకు సంభందించిన 5 కోట్ల రూపాయల పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. మరో 16 కోట్ల రూపాయల పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ సరఫరా డిమాండ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలను మొదటిగా ప్రారంభించింది చంద్రబాబే నని అన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యుత్ శాఖను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను



అస్తవ్యస్తంగా మార్చిందని అన్నారు.అదేవిధంగా పక్కా ప్రణాళికతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని. రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాల్లో డ్రెయిన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో అన్ని సమస్యలు పరిష్కరించడంతో పాటు పల్లెల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ మస్తాన్ రావు, ఏఈ మైలా శ్రీనివాసరావు స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వరి నాట్లలో కలుపు నివారణకు సూచనలు

త్రిపురాంతకం, మేజర్న్యూస్: నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ రాయకట్టు పరిధిలోని గణపవరం గ్రామ పంచాయతీలో భూములు రైతులు సకాలంలో వరినాట్లు వేసుకున్నారు. గత ఏడాది సాగర్ నీరు సరఫరా వరిసాగు చేయనందున మెట్టపైర్లు వేసుకున్న భూముల్లో ప్రస్తుతం సాగర్ నీరు విడుదల కావడంతో వరి నాట్లు వేసుకున్నారు. నాట్లు వేసుకున్న మూడు రోజులకు కలుపు నివారణకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు అవసరమైన మందును పిచికారి చేస్తున్నారు. కలుపు నివారణ అయితే కొంతమేర పైరు దుబ్బు కట్టి ఎత్తుగా పెరిగి పంట దిగుబడికి మంచి అవకాశాలుంటాయని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు రైతులు పాటిస్తున్నారు. ఈ క్రమంలో రైతులు వరి నాట్లలో కలుపు నివారణ మందును చేస్తున్నారు రైతుకు పంట సాగుకు పెరిగిన పెట్టుబడికి అవసరమైన క్రిమిసంహారక మందులు ఎరువులు ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తే రైతుకు ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తుందని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



## విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు, కేసులు నమోదు

**- ఎఇ మోహనరెడ్డి**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని పలుగ్రామాలలో విజిలెన్స్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఇ కట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు, కనిగిరి డివిజన్ విద్యుత్ సిబ్బంది దాడులుచేసి అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న పలువురిపై కేసులు నమోదుచేసి జరిమానా విధించినట్లు మండల విద్యుత్ ఎఇ కె.మోహనరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని 40మంది వినియోగదారులు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు తనిఖీలలో గుర్తించి 1,46,000 రూపాయలు జరిమానా విధించినట్లు ఎఇ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ విద్యుత్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఇ కట్టా వెంకటేశ్వర్లు, కనిగిరి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు, కనిగిరి డిఇ ఆర్.ఉమాకాంత్, కనిగిరి డివిజన్ ఎఇలు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు మండల ఎఇ కె.మోహనరెడ్డి తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని చందలూరు గ్రామంలో గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు కుటుంబాలను కలిసి పరామర్శించారు. చందలూరు గ్రామంలో ఇటీవల మరణించిన పోలూరి సింగయ్య కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల మరణించిన అల్లం అంజమ్మ ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన చిట్టా బత్తిన సుబ్బారావు మరణించగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. పాలెపు హనుమంతరావు మరణించగా ఆయన మృతికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను రవికుమార్ పరామర్శించారు. గ్రామానికి చెందిన పెంట్యాల చంద్రమ్మ దశదిన కార్యక్రమానికి మంత్రి హాజరై ఆ చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలోని పలువురు నాయకులను ఈ సందర్భంగా ఆయన పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు, పార్టీ మండల నాయకులు పెంట్యాల










రాధాకృష్ణ, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, రామలింగేశ్వర స్వామి,గుర్రం ఆదిశేకర్, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, ఎనికపాటి అశోక్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, గుడిబండ్ల ఆది రెడ్డి, మాజీ సర్పంచ్ ఉన్నం రవి, గొట్టిపాటి కాజా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వ్యవసాయంలో రైతులు ,కౌలు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అలవలపాడు, బయట మంజులూరు గ్రామాల్లో రైతులు ఆందోళన చేశారు. ఈ మేరకు ఆయా సచివాలయాల్లో సెక్రెటరీలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అలవలపాడు లో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచి పోయిందని, వ్యవసాయానికి పెట్టుబడుల కోసం బ్యాంకులు ,ఇతర వడ్డీ వ్యాపారుల చుట్టూ రైతులు ,కౌలు రైతులు తిరగవలసి వస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల హామీగా ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలను ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద రైతులు అందజేయాలని, రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పాస్ పుస్తకాలను 1బి, అడంగల్ రానందువల్ల రైతులు బ్యాంకు రుణాలకు అనర్హులవుతున్నారని చెప్పారు. గత 15 ,20 సంవత్సరాల నుండి వ్యవసాయం తీవ్రవడుదుడుకులతో సాగుతుందని, అతివృష్టి ,అనావృష్టి ,ప్రకృతి వైపరీత్యాలు కారణంగా, పంటల సక్రమంగా పండగ పోవటం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల రూపాయలు మేరకు అన్ని బ్యాంకుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే జీవో నెంబర్ 22ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును



కొనసాగించాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులన్నిటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ జోన్ లో వరి పంటకు నీరు ఇవ్వాలని కాల్వ రిపేర్లు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ మేరకు సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సరికొండ రామచంద్రరాజు, పూసపాటి సుబ్బరాజు, కృష్ణంరాజు, గరికపాటి శంకర్ బాబు, గొట్టిపాటి నాగేశ్వరరావు ,గరికపాటి సాగర్, లోకి రెడ్డి చెన్నారెడ్డి, కోమటి పున్నారావు, గొట్టిపాటి వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## చీమకుర్తిలో వినాయకుని లడ్డు రూ.45 వేలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: చీమకుర్తి పట్టణంలోని ఎంఎన్ఆర్ కృష్ణ ప్రియ అపార్ట్మెంట్‌లో గురువారం రోజు నిర్వహించిన వినాయకుని లడ్డు వేలం పాటలో భక్తుడు చింతల వెంకటేశ్వరరావు రూ.45 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్నం నాగరాజు, చంద్రారెడ్డి, మల్లికార్జున్, చింతల భరత్, ఎం.వెంకటేశ్వర్లు, పార్థసారది, తిరుపతిరెడ్డి, క్రిష్ణ తదితరులు ఉన్నారు.పట్టణంలోని ప్రగతి మోడల్ స్కూల్‌లో వినాయకుని లడ్డును వేలం పాటలో 10వ తరగతి విద్యార్థి చల్లా ప్రసన్న రూ.8,000 లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి మోడల్ స్కూలు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల విరాళాలు చీమకుర్తి తహశీల్దారుకు అందజేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: చీమకుర్తి పట్టణంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం సేకరించిన విరాళాలు తహశీల్ దారు బ్రహ్మయ్యకు రూ.21, 500 లు అందజేశారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు బ్రహ్మయ్య సమక్షంలో విజయవాడ వరద బాధితుల కోసం రెండు రోజుల పాటు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో విద్యానికేతన్ స్కూల్ మరియు మెప్మా కార్యాలయం, ఇంటింటికి సేకరించిన విరాళాలను తహశీల్దారు బ్రహ్మయ్య లెక్కించారు. లెక్కించిన విరాళాలు రూ.16,500 లు మరియు డా.మద్దాళి మాధవరావు తన సొంత నిధులు రూ.5,000 కలిపి ఇచ్చారని వీటిని ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించటమే అంతే కాకుండా తన సొంత నిధులు కలిపి అందజేయటం పట్ల డా.మద్దాళి మాధవరావును తహశీల్దారు బ్రహ్మయ్య అభినందించారు. డా.మద్దాళి మాధవరావును స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలో వరద బాధితుల సహాయార్థం ప్రజలు ముందుకు రావాలని తహశీల్దారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డా.మద్దాళి మాధవరావు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో వరద బాధితులను ఆదుకొనేందుకు తన వంతు సహాయంగా ఉడుతా భక్తిగా విరాళాలు సేకరించి, వారికి అందజేయటం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. తనకు విరాళాలల సేకరణలో సహకరించిన ప్రతి ఒక్కరికి డా.మద్దాళి మాధవరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ.రామారావు, సుధీర్ కుమార్ జేపీ, కంప్యూటర్ ఆపరేటర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలి

చీరాల, మేజర్‌న్యూస్: కోల్ కత్తాలో జూనియర్ డాక్టర్ మౌమితపై లైంగిక దాడిచేసి వైద్యురాలుపై హత్యాచార హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన పార్టీ నాయకులు గురువారం మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ నాయకుడు షేక్ జిలాని మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొస్తున్నప్పటికి అవి సరైన పద్ధతిలో అమలు



కాలేకపోవడంతో దేశంలో స్త్రీలపై రక్షణ లేకుండా పోయిందన్నారు. అయితేచట్టాలను ప్రభుత్వాలు మాత్రమే అమలు చేయాలనుకోకుండా ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు యువకులను పద్ధతిగా పెంచడంతో, అసలు చట్టాలు అవసరం కూడా ఉండదన్నారు. ఆడపిల్లల రక్షణ కోసం చట్టాలు తీసుకురావాలని అన్నారు. ప్రతి చిన్న పిల్లవాడు చిన్న వయసు నుంచి అనుసరిస్తున్న విధానాలు, స్నేహాలు, చెడు అలవాట్లను తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి వారిని సక్రమమైన మార్గంలో పెంచాలన్నారు. సమాజంలో ప్రతి యువకుడు బుద్ధిమంతుడుగా ఉంటే మహిళ రక్షణ చట్టాలతో అవసరమేముంటుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్,షేక్ సుభాని,జిలాని,రఫీ,యూసఫ్, పటాన్, ముస్తఫా, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంప్‌లను పరిశీలించిన డిప్యూటి డిఎంహెచ్ఓ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కరేడు వైద్యాధికారి డాక్టర్ కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం మండలంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఉలవపాడులోని వరిగచేను సంఘం, మన్నేటికోట గ్రామంలో లార్వా ఫీవర్ సర్వే చేశారు.డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రియం వద ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆయా ప్రాంతాల ప్రజలతో మాట్లాడి ఆరోగ్య సమస్యలపై వారికి అవగాహన కల్పించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే

# ఆరోగ్యవంతమైన జీవితం

- 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాల్లో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పరిసరాల పరిశుభ్రత అనేది ప్రజల జీవన విధానంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగా వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను ఈ దిశగా విస్తృత అవగాహన కల్పించేలా చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. అక్టోబరు రెండో తేదీని 'స్వచ్ఛ భారత్ దివస్'గా జరుపుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 17 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా పేరుతో ప్రజలను భాగస్వాములను చేస్తూ వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ పక్షోత్సవాలను నిర్వహించడంపై గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ప్రకాశం భవనం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, అనంతరం ఆయా అంశాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పక్షోత్సవాల ఉద్దేశము, ప్రభుత్వ లక్ష్యాలను ఆమె వివరించారు. పారిశుద్ధ్య డ్రైవ్స్ నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు, ఇంకుడు గుంతల ప్రాధాన్యాలను తెలిపేలా అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన, అనవసర యాప్స్ తొలగించి ఎలక్ట్రానిక్ పరికరాల నిర్వహణపై సైబర్ స్వచ్ఛత - డిజిటల్ స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు, గ్రామ - వార్డు సభల నిర్వహణ, మురుగు కాల్వలలో పూడికలతీత, ఫుట్పాత్‌ల నిర్వహణపై అవగాహన, తాగునీటి వనరుల క్లోరినేషన్, పార్కులు, పర్యాటక కేంద్రాల సుందరీకరణ, పారిశుధ్య కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య శిబిరాల నిర్వహణ, పి.పి.ఈ. కిట్ల పంపిణీ, పారిశుధ్య కార్మికులను గుర్తించి ప్రభుత్వ పథకాలను వారికి వర్తింప చేయడం తదితర కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి.పి.ఓ. ఉషారాణి, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవి కుమార్, జడ్పీ సి.ఈ.ఓ. మాధురి, ఇన్చార్జి డి.ఈ.ఓ. సామా సుబ్బారావు, డి.ఎం.హెచ్.ఓ సురేష్ కుమార్, డ్వామా ఏ.పి.డి. వందర్మాన్, ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఈ.ఈ. మురళీధర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై ట్రాక్టర్లు ఇప్పిస్తామని కోట్లు వసూలు

- దర్శి నియోజకవర్గంలో 10 కోట్లు కు పైగా వాసులు చేసిన వైసీపీ నాయకుడు మేన అల్లుడు
- గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు
- నమ్మి మోసపోయాము ఆదుకోండి మంత్రి గొట్టిపాటి వద్ద మొర పెట్టుకున్న బాధితులు
- బాధితులకు భరోసా ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



దర్శి, మేజర్‌న్యూస్: అతనొక ప్రైవేట్ కంపెనీ లో ఉద్యోగి రైతులకు మాయ మాటలు చెప్పి ట్రాక్టర్ లు, వ్యవసాయ పరికరాలు అతి తక్కువ ధరలో రైతులకు సబ్సిడీపై అందచేస్తామని మాటలు గారడీ తో మాయ మాటలు చెప్పి రైతులను నట్టేట ముంచిన వైసిపీ నేత మేన అల్లుడు. వివరాలలోకి వెళ్తే తాళ్లూరు మండలలోని కొత్త పాలెం గ్రామానికి చెందిననాగార్జున రెడ్డి ప్రైవేట్ కంపెనీ లో ఉద్యోగి, ఆయన, మేన మామ తాళ్లూరు మండల జడ్‌పిటిసిగా ఉన్నారు. అదే అదునుగా తక్కువ ధరలకే ట్రాక్టర్‌లు వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందచేస్తామని రైతులను నమ్మించారు.కొందరు రైతులకు ఇప్పించి రైతులను నమ్మించి మోసం చేశాడు. 2022 నుండి వసూలు చేసినట్లు రైతులు తెలిపారు. కొందరు రైతులు ఆశపడి భార్య మెడలలోని పుస్తెలు సైతం తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చి నాగార్జున రెడ్డి కి అందచేశారు దర్శిముండ్లమూరు తాళ్లూరు, కురిచేడు, దొనకొండ, మరో నాలుగు మండలకు చెందిన రైతులు 10 కోట్లుకు పైగా నాగార్జున రెడ్డికి ముట్టచెప్పారు.. రోజులు గడచిన తమకు ట్రాక్టర్‌లు రాక పోవటం తో రైతులు నాగార్జున రెడ్డిని నిలదీశారు. అధికారంలో వై.కా.పా ప్రభుత్వం ఉండటం, తన మేన మామ ప్రజా ప్రతినిధిగా ఉండటం తో న్యాయం జరగలేదని బాధిత రైతులు తెలిపారు. దీని పై గతంలో ప్రకాశం ఎస్.పి దామోదర్ కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు దా నికి స్పందించిన ఎస్.పి విచారించాలసిందిగా దర్శి డి.ఎస్.పిని ఆదేశించినట్లు బాధితులు తెలిపారు. రైతులు డిఎస్‌పిని కలవగా సిఐ, ముండ్లమూరు ఎస్‌ఐని కలవాలని సూచించినట్లు రైతులు తెలిపారు. బాధిత రైతులు గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను కలసి తమ గోడు ను వెళ్ళ బుచ్చుకున్నారు. భయ పడ వద్దని న్యాయం చేయి స్తామని రైతులకు మంత్రి భరోసా ఇచ్చారు. దీనిపై మం త్రి నారా లోకేష్ కూడా కలవ నున్నట్లు బాధితులు తెలిపారు.

## వరద బాధితులకు రూ 1,55,55,555 విరాళం



చిన్న గంజాం మండల అధ్యక్షుడు పోద వీరయ్య, విక్రమ్ నారాయణ తండ్రి, సోదరులు, తదితరులు ఉన్నారు.

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పర్చూరు నియో జకవర్గం, చిన్నగంజాం మండలం గొనసపూడి గ్రామ ంలో గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణరావు, విక్రమ్ నారాయణ కుటుం బం తరపున విజయవాడ వరద బాధితుల ఆర్థిక సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ 1,55, 55,555 రూపాయలను చెక్ ద్వారా సీఎం చంద్ర బాబు కు అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశి వరావు సూచనలు మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ అన గాని సత్యప్రసాద్, ఆధ్వర్యంలో సీఎంకు అందజే శారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ







## దాతల సహకారం మరువలేనిది

- వరద బాధితులకు రూ 8 లక్షలు విరాళాలు
- ఎమ్మెల్యే దామచర్ల దంపతులకు చెక్కులు అందజేసిన దాతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు చేయూతను అందించేందుకు ముందుకు వస్తున్న దాతలకు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గురువారం నగరంలోని మౌర్య హొటల్‌లో స్నేహ సేవిక సమితి సభ్యులు విజయవాడ వరద భాదితులుకు సహాయార్థం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామ చర్ల దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ వాడ వరద భాదితులుకు స్నేహ సేవిక సమితి సభ్యులు రూ 5 లక్షలు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ సభ్యులు లక్ష, భాగ్య నగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యు లు లక్ష, కెవి నర్సింగ్ హాస్పిటల్ వారు లక్ష, మొత్తం 8 లక్షల రూపాయల చెక్కులను జనార్ధన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ రాష్ట్రం లో భారీ ఎత్తున సంభవించిన వరదల వల్ల ఎదుర్కొం టున్న సమస్యలు తనకు ఎంతో బాధకు గురి చేశాయన్నారు. బాధితులకు మీరంతా ముందుకు వచ్చి సహాయం చేయడం చాలా మంచి పరిణామం అన్నారు. ఇలాంటి విపత్తు సమయంలో అందరూ ముందుకొచ్చి సహాయం చేయాలి అన్ని కోరారు.

## చంద్రబాబు సేవలు మరువ లేనివి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ వంటి విపత్కార పరిస్థితులు సైతం రాష్ట్ర ప్రజలు ను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న సేవలు మరువ లేనివి అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలం బసవాపురం గ్రామంలో గురువారం రాత్రి గ్రామస్తుల ఆహ్వానం మేరకు దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గణేశుని ఉత్సవాలలో భాగంగా స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలంటే స్వామివారి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. తుఫాను వంటి విపత్కర పరిస్థితులలో సైతం రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతటి సాహసం చేశారో అందరం చూసాం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. గ్రామంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళల ఆదరాభిమానాల నడుమ కోలాహలంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కి, యువ నాయకులు లలిత్ సాగర్ కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

## రైతులపై బ్యాంకర్లు కనికరం చూపాలి: కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: కృష్ణా నది వరద విపత్తును ప్రకృతి వైపరీత్యంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో జరిగింది.వరద విపత్తు బాపట్ల జిల్లాను తీవ్ర నష్టానికి గురిచేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని రైతులకు అపార నష్టం వాటిలిందన్నారు. ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యం అవుతున్న బ్యాంకర్లు విపత్తు సమయంలోనూ తమ వంతు సహాయం అందించాలన్నారు. రైతులను ఆదుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు ప్రకారం పనిచేయాలన్నారు. జిల్లాలో 1.81 లక్షల ఎకరాలు సాగవుతుండగా, 86 వేల ఎకరాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలోని రైతులకు అపార నష్టం వాటిల్లిందన్నారు. కృష్ణ నది పరివాహక ప్రాంతాల్లోని లంక గ్రామాలకు చెందిన రైతులు భారీగా నష్టపోయారన్నారు. మానవతా దృక్పథంతో రైతులపై బ్యాంకర్లు కనికరం చూపాలన్నారు. విపత్తునకు గురైన ప్రాంతాలలో బ్యాంకర్లు అవగాహన సదస్సులు నిర్వహించి రుణ సదుపాయానికి కృషి చేయాలన్నారు. రుణాల రీ షెడ్యూల్ పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. రికవరీలపై ఒత్తిడి చేయరాదన్నారు. లంక గ్రామాలలో గోకులాలు తక్షణమే మంజూరు చేయాలన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి బ్యాంకర్లందరూ ఒకరోజు వేతనాలను విరాళంగా ఇవ్వనున్నట్లు ఎల్ డి ఎం శివకృష్ణ తెలిపారు. విపత్తు సహాయ నిధికి విరాళంగా ఇస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, రీజనల్ మేనేజర్ మాధురి, వివిధ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక లడ్డును రూ.1,30,116 పాడిన జడ్పీటీసీ కస్తూరి రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్తపేటలో గణేష్ నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద జరిగిన లడ్డు పాటలో కనిగిరి జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి 1,లక్ష 30116 రూపాయలు పాట పాడి గణపతి లడ్డును దక్కించుకున్నారు. అలాగే రెండవ లడ్డును వేలూరి వెంకటేశ్వరరెడ్డి రూ.70 వేలు, చాగం రెడ్డి గోపి డబ్బుల దండను రూ.21 వేలు, యాళ్ల పద్మ కలశంను రూ.11500లు పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులు వారిని సత్కరించి అభినందించారు.



## ఆర్టీవో వెంకట నాగలక్ష్మిని సన్మానించిన రాజేష్

మార్టూరు, మేజర్‌న్యూస్: బ్రేక్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆర్టీవోగా కందుకూరులో ఉన్నత బాధ్యతలు చేపట్టిన వెంకట నాగలక్ష్మిని వెంకయ్య ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వెంకట నాగలక్ష్మి వెంకయ్య ఆశ్రమానికి ఎంతో తోడ్పాటు అందించారని గుర్తు చేశారు. అనంతరం ఆర్టీవో మాట్లాడుతూ ఆశ్రమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## అధిక పొగాకు ఉత్పత్తి కొనుగోలు

కొండెపి, మేజర్‌న్యూస్: కొండెపి పొగాకు వేలం కేంద్రం పరిధిలో ఉన్నటువంటి అదనపు పొగాకును బ్యానర్‌కి 8 బేళ్ళుచొప్పున నేటి నుంచి శుక్రవారం పదకొండవ రౌండ్ పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు వేలం నిర్వహణాధికారి తెలియజేశారు. 13న శుక్రవారం జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగేళ్ల, జాల్లపాలెం, పీరాపురం, 14న శనివారం ధర్మవరం, కోయవారి పాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కొడిపాలెం, తాటాకులపాలెం, 17న మంగళవారం చెటపాలెం దాదానా యుడుపాలెం, పోలిరెడ్డిపాలెం, రామాయపాలెం, దాసిరెడ్డిపాలెం, కొండెపి, 18న బుధవారం ఎన్.ఎన్. కండ్రిక, పెట్లూరు, వర్ధినేనిపాలెం, జగ్గరాజుపాలెం, 19న గురువారం అయ్యపరాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్ద కండ్లగుంట, 20న శుక్రవారం నతుకుపాడు, కె.అగ్రహారం, మూగచింతల, గుర్రపడియా, నెన్నూరుపాడు, 21న శనివారం నేతివారిపాలెం, రామచంద్రపురం, 23న సోమవారం కట్టావారిపాలెం, నరసింగోలు, 24న మంగళవారం అనకర్లపూడి, పెరిదేపి, మిట్టపాలెం, ముప్పరాజువారి పాలెం, 25న బుధవారం కామేపల్లి, పచ్చవ, 26న గురువారం అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు. 27న శుక్రవారం చోడవరం, ముప్పవరం, 28న శనివారం చిన్న వెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాల వారీగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వేలంనకు పొగాకు బేళ్ళు తెచ్చేటువంటి రైతులు సాఫ్ట్, హీటడ్ బేల్స్ లేకుండా చూసుకోవలెను. 150 కేజీలు కంటే ఎక్కువ లేకుండా చెక్ చేసుకోవలెను కాటాలు వేయబడవు. మార్కెట్‌కి అనుగుణంగా ఉన్న బేళ్లను ముందు రోజు వచ్చి పరిశీలించి బేల్స్ తెచ్చుకోవాలన్నారు.



## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా

పొదిలి, మేజర్ న్యూస్ : మండలంలోని మాధిరెడ్డిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మీగడ చంద్రమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు హాజరై చంద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉప సర్పంచ్, మాదాల వారి పాలెం మాజీ సచివాలయం కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంటు అనికాళ్ళ ఈశ్వర్ రెడ్డి, గుంటూరి పిచ్చిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి (గోరి), మీగడ ఓబులరెడ్డి, వెంకట రావు, కంభాలపాడు మాజీ సర్పంచ్ పులగొర్ల శ్రీనివాస్, రమేష్ రెడ్డి ,చంద్ర రెడ్డి, పోతవరం యూత్ నాయకులు బోనం బ్రహ్మ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి



ఉపాధ్యాయురాలు కందుల సుజాత, నాగంపల్లి యూపీ పాఠశాల ఉపాధ్యాయురాలు టి పద్మ గాయత్రి , చేరెడ్డివారిపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు శైలజ ల ను శాలువలు కప్పి, పూల మాలలతో సత్కరించారు.

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి ఎస్ కే డాంగే షరీఫ్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 5వ తేదీన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి, మండల స్థాయి లో ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం ఎం ఆర్ సి, యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ డాంగే షరీఫ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎన్రోల్మెంట్ పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఆవశ్యకత అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ఉపాధ్యాయ పోస్టులను పెంచుకునేందుకు ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఎంఈఓ 2 బరిగే నరసింహారావు మాట్లాడుతూ యుటిఎఫ్ నాయకత్వం ఆర్థిక సహాయ సహకారాలు అందించడం జరిగిందని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ హై మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందించాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పౌర సమాజం కు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రశ్నించే విద్యార్థులుగా తయారు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. చిన్నారి కట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు టి రామారావు,రతన్ బాబు, సిద్ధవరం ప్రాథమిక పాఠశాల

మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఎంజి సంధాని సిద్ధవరం, పి రమణమ్మ నాగంపల్లి, ప్రభాకర్ రావు ఎదురాలపాడు, ఎం సుబ్రహ్మణ్యం నాయుడుపేట, కెవి నారాయణ పాతపాడు, ఆర్.బి శివజ్యోతి నాగిరెడ్డిపల్లి , ఈ సందర్భంగా ఇటీవల రిటైర్డ్ అయిన విశ్రాంత ఉపాధ్యాయులు సీతారామయ్య కొడె గురవయ్య ఆంజనేయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి బాల వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ మండలఅధ్యక్ష కార్యదర్శులు కే కామేశ్వరరావు, డి సుజాత, గాయం కాశిరెడ్డి ,శర్మ , హరిబాబు, నరసింహారావు, పోలు శ్రీనివాసరెడ్డి ,కాసు తిరుపతిరెడ్డి, హబిబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్ ,పి శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్‌పి నాయకులు పప్పుల శ్రీనివాసులు రెడ్డి, రాఘవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళిత, గిరిజనులు వ్యవసాయ పద్ధతిలో ఆధునిక మెళుకువలు తెలుసుకోవాలి







దర్శి, మేజర్‌న్యూస్: దళిత, గిరిజన రైతులు కౌలు రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ రుణాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసుకొని పంటలలో అధిక దిగుబడి ఎక్కువగా వచ్చే విధంగా రైతులు కృషి చేసుకోవాలని దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ బాలాజీ నాయక్ రైతులకు తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన దర్శి కృషి విజ్ఞాన కేంద్రం నందు ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రభుత్వ అధికారులకు ముఖాముఖి సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ సిహెచ్ వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు యాజమాన్య పద్ధతి ద్వారా నూతన వంగడాలను ఉత్పత్తి చేసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులు ద్వారా క్షేత్రస్థాయిలో పంటల దిగుబడుల గురించి తెలుసుకొని వ్యవసాయం చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఎం.హేమలత, దర్శి మండల వ్యవసాయ అధికారి వి.బాలకృష్ణ నాయక్, కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.వెంకటేశ్వర్ రెడ్డి, దర్శి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఎన్.నాగేశ్వరావు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు నల్లమాల తిరుపతిరావు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో-ఆర్డినేటర్ గుంటూరు నాగమణి, ఒంగోలు సిటీ కో-ఆర్డినేటర్ గుత్తి కోటేశ్వరరావు వివిధ మండలాల నుంచి వచ్చిన ఎస్సీ, ఎస్టీ రైతులు పాల్గొని వ్యవసాయంలో వారికున్న అనుమానాలను అధికారుల నుండి నివృత్తి చేసుకున్నారు.

## వరద బాధితుల చేయూత

### ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు చెక్కును అందజేసిన మాజీ సర్పంచ్ నరసయ్య



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు మాదాల నర్సయ్య గురువారం ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్‌కు విజయవాడ వరద బాధితుల చేయూత నిమిత్తం లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. అదేవిధంగా చీమకుర్తిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ చేయూత నిమిత్తం 50 వేల రూపాయలు నగదును మాజీ సర్పంచ్ మాదాల ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు అందజేశారు. వరద బాధితులు, అన్నా క్యాంటీన్ కొరకు సహకారం అందించిన నరసయ్యను ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా సంతనూతలపాడు మండలం ఎనికపాడు చెందిన టిడిపి నాయకులు కట్టా సుబ్బారావు వరద బాధితులకు చేయూత నిమిత్తం 30 వేల రూపాయల నగదును ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు అందజేశారు. సుబ్బారావును ఎమ్మెల్యే విజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, టిడిపి నాయకులు మాదాల రాంబాబు, కరిచేటి నరసింహారావు, మాదాల రవి, కాకర్ల గోవిందయ్య,ఉప్పలపాటి ప్రభాకర్, మాదాల హనుమంతరావు, మాదాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాప సమాచారం తెలియచేయండి

- ఎస్ఐ మురళీ



దర్శి, మేజర్‌న్యూస్: రెండు నెలల క్రితం విజయ వాడలో తల్లి దగ్గర నుండి తప్పిపోయి, అప్పటి నుంచి విజయవాడలో హాస్టల్ నందు ఆశ్రయం పొందు తుంది. తన పేరు గంగ అలియాస్ ద్వారక అని, తల్లి పేరు బిందు అలియాస్ రెబకా అని, తండ్రి పేరు ఖాదర్బాషా అలియాస్ రాజు అని, వాళ్ళ అక్కల పేర్లు సరస్వతి, యమున పాప వయసు సుమారుగా 06 సంవత్సరాలు ఉంటాయి. తన తండ్రి తాపీ పని చేస్తూ ఉంటాడని, తల్లితండ్రులు గొడవపడి విడిపోయారని, తండ్రి నెల్లూరులో ఉంటారని, వీరు దర్శి, కనిగిరి, వినుకొండ మొదలగు ప్రాంతాల్లో బెగ్గింగ్ చేస్తూ ఉంటారని దర్శి ఎస్ఐ మురళి తెలిపారు. దర్శిలో పాప అమ్మమ్మ వాళు ఉంటారని చెపుతుందని తెలిపారు. దయచేసి పాపకు సంబంధించిన వాళ్లను దర్శిలో గుర్తించగలరని కోరారు. సమాచారం తెలిపేస్తే ఈ నెంబర్ 89770 38894 ఫోన్ చేయాలని కోరారు.

## 20న మండల సర్వసభ సమావేశం



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండల పరిధిలని పెద్ద దోర్నాలలో ఈనెల 20వ తేదీన మండల సమావేశం నిర్వహి స్తున్న ట్లు ఎం.డి.ఓ ఎం.నాసర్ రెడ్డి తెలిపారు. ఎంపీపీ గుమ్మ పద్మజ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తగు నివేదికలతో హాజరుకావాలని ఎండిఓ తెలిపారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో అక్రమ రేషన్ బియ్యం రవాణాను టిడిపి నాయకులు కార్యకర్తలు అడ్డుకున్నారు. ఓ ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా గుర్తించిన టిడిపి నాయకులు కార్య కర్తలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఆటోలో సుమారు 30 బస్తాలకు పైగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. అర్ధవీడు నుంచి పెద్దారవీడుకు ఈ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడంతో పాటు ఆటోను అధికారులు సీజ్ చేశారు.



## నారాయణమ్మ మృతి తీరని లోటు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తి పాటి పుల్లారావు తల్లి నారాయణమ్మ మృతి చెందారు. ఆమె మృతి తీరని లోటు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నారాయణమ్మ మృత దేహాన్ని టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వరదబాధితులకు ఆహారం పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: విజయవాడలోని సింగనగర్ వరద ప్రభావిత ప్రాంతంలో కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పఠాన్ హనీఫ్ ఖాన్ కుటుంబ సభ్యుల సహ కారంతో 500 మందికి ఆహారం,1000 మంచినీటి బాటిల్స్ ను తరలించినట్లు గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. సందర్భంగా ఈ సందర్భంగా అహ్మద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు ,వరద బాధితులకు సాయం చేయడానికి దాతలు సేవాభావం తో ముందుకు రావాలని ఎమ్మెల్యే వేగే శన నరేంద్ర వర్మ రాజు పిలుపుతో ఆహారంను మంచినీళుఅం దించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, పఠాన్ హనీఫ్ ఖాన్,షేక్ ఖాదర్ వలి,పఠాన్ నాగూర్ ఖాన్ ,షేక్ బహదూర్ బాషా ,షేక్ మున్నా ,షేక్ కరిముల్లా, షేక్ సుభాని ,షేక్ గపూర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వర్గాలకు దుప్పట్లు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల కృష్ణానది వరదలలో నిరాశ్రయులైన జువ్వలపాలెంలోని చేనేత వర్గానికి చెందిన 17 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ తెలిపారు.గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకుపల్లి మండలం రాజవోలు గ్రామానికి చెందిన చిలుకోటి లక్ష్మీనారాయణ- వెంకటరత్నం దంపతులు సమకూర్చిన దుప్పట్లు,చీరలను గురువారం ఉదయం సిపిఎం నాయకులతో కలసి చేనేత కుటుంబాలకు అందించినట్లు ఆయన తెలిపారు.అలాగే భట్టిప్రోలు మండలం పెసర్లంక పంచాయతీ శివారు పల్లెపాలెంకు చెందిన పది మంది భజన కళాకారులకు కూడా చీరలు,దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య(జోజి బాబు)లక్ష్మీనారాయణ- వెంకటరత్నం ల దాతృత్వాన్ని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దీపాల సత్యనారాయణ,కే.రామస్వామి పాల్గొన్నారు.

## మొక్కల నాటుదాం...ప్రకృతిని కాపాడుకుందాం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సామాజిక బాధ్యత గానే కాకుం డా భావి తరాలకు మంచి భవిష్యత్ అందించే అవకాశం మొక్కలు నాటి పచ్చదనం పెంచడం ద్వారా మాత్రమే వస్తుంది అని, ప్రతి పుట్టిన రోజు నాడు ఒక మొక్కను నాటడం ద్వారా సగటున మనిషి 50 మొక్కలు నతవచ్చని జిజిహెచ్ డిప్యూటి సూపరిండెంట్ డా. ఎన్. కిరణ్ పిలుపు నిచ్చారు. ఇంటర్నేషనల్ day of clean air and blue sky day సందర్భంగా మెడికల్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చెప్పటిన మొక్కల నాటే కార్యక్రమం, అవగాహన సదస్సులో ఆయన పాల్గొ న్నారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా. తిరుమల రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధి కారి డా. రమేష్ బాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ప్రపంచాన్ని వణికిస్తున్న ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎం వో డా. చెంచయ్య, డెప్యూటీ సూపరిండెంట్ డా బాలాజీ నాయక్, డా ప్రభాకరరావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా హేమంత్ కమ్యూనిటీ మెడిసిన్ సిబ్బంది, మేదికోలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన పానెం చిన్న హనిమి రెడ్డి





బల్లికురవ, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి పానెం చిన్న హనిమి రెడ్డి పర్యటించి పలువురిని పరామర్శించారు. ముందుగా కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన షేక్ కరీమున్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన షేక్ నాగూర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బల్లికురవ గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీను వలి మాతృమూర్తి షేక్ ఖాశింబి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పానెం చిన్న హనిమి రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వీరి వెంట మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, స్థానిక నాయకులు ఉన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మెటీరియల్స్‌ను పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. మండల పరిధిలోని పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8.వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలు వ్రాసి తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు చెల్లించాల్సిన ఫీజులను, అవసరమైన పరీక్ష సామాగ్రిని, మెటీరియల్స్ ను తన సొంత నిధులతో చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరలక్ష్మమ్మ, జనార్దన్ రెడ్డి, బాల సుందరం, ప్రమీల నారిశ్రీ, పీరయ్య తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు. పాఠశాల విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిపిఐ (యం) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి దివంగతులయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని అస్వస్థతో ఆసుపత్రిలో చేరిన ఏచూరి కోల్కుంటారని భావించా ఆయన మరణం బాధాకరం అన్నారు బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగర కొండ.50 సంవత్సరాల నుండి రాజకీయ సేవ చేసిన విశిష్ట నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి,జాతీయ స్థాయిలో అనేక ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి నాయకత్వం వహించారు.ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ఆయన మృతి చెందారనే వార్త తీవ్ర విషాదాన్ని నిం పింది.ఆయన కుటుంబానికి, వామపక్ష పార్టీలన్నిటికీ తీరని లోటుని మొత్తం సీపీఎం సోదర వర్గానికి సి.పి.ఐ జిల్లా కార్యదర్శి గా ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఆరు రోజులు పూజలు అందుకున్న గణనాథుడు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వినాయక చవితి హిందువులకు తొలి పండుగ భాద్రపద శుద్ధ చవితి సందర్భంగా గత ఏడవ తేదీన భట్టిప్రోలు మండలం లోని పల్లె కోన గ్రామం లోని రామ మందిరం వద్ద వినాయకుని విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేశారు.వినాయకుడి పూజా కార్యక్రమంలో అద్దంకి సాంబయ్య-మల్లేశ్వరి దంపతులు పాల్గొనగా పూజా కార్యక్రమాలను పడమట వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు గణాధిపత్యం పొందిన రోజు గనుక,వినాయక చవితి లేదా వినాయక చతుర్థి పండు గను హిందువులు జరుపుకుంటారని,ఈ రోజునే వినాయకుడు పుట్టాడని గణాధిపత్యం పొందడాన్ని పలు పురాణ గాథలు ప్రచారంలో ఉన్నాయని,వినాయక చవితి రోజున ప్రాతః కాలమే లేచి,ఇంటిని శుభ్రం చేయాలని తరువాత అభ్యంగన స్నానాలు ఆచరించి, ఉతికిన వస్త్రములు ధరించాలని తెలిపారు.మామిడి ఆకుల తోరణాలు కట్టి, ఇంటిని అలంకరించి,ఓ పీటకు పసుపు రాసి,ఇంటికి ఈశాన్య భాగంలో లేదా ఉత్తర దిక్కులో ఉంచి ఓ పళ్ళెంలో బియ్యం పోసి, బియ్యంపై తమలపాకులు పేర్చి,అగరు వత్తులు వెలిగించి,దీపారాధన అనంతరం మంత్రాన్ని ఉచ్చరిస్తూ చేయాలని తెలిపారు.పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాయన ప్రసాదరావు పాల్గొన్నారు.కమిటీ సభ్యులు కొప్పుల గోపి,అద్దంకి శరత్, యేమినేని శివగోపి,ఉయ్యూరు అంకమ్మ మరి కొంతమంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరు రోజులు పూజలు అందుకున్న విఘ్నేశ్వర నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా కోలాహలంగా గురువారం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి నిమజ్జన కార్యక్రమానికి తరలి రాగా విఘ్నేశ్వరుని ప్రతిరూపాన్ని కృష్ణానది జలాలలో ఘనంగా నిమజ్జనం గావించారు.

## పౌష్టికాహార మహోత్సవాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పౌష్టికాహార మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. మాసోత్సవాలలో సిడిపిఓ సిహెచ్ భారతి, తాళ్లూరు మండల అభివృద్ధి అధికారి యుగ కీర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు, బాలకిషో రాలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండా లని కోరారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచు కోవాలన్నారు. పాఠశాలలోని బాలబాలికలకు యుక్త వయసులో వచ్చే సమస్యల గురించి వారు తీసుకోవలసిన పౌష్టిక ఆహా రాన్ని గురించి వివరించారు. గ్రామంలోని గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, గ్రామ ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, జ్యోతి, మరియమ్మ, సుశీల, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రెల్లి కాల నీలో మంగళవారం తెల్లవారుజామున కరెంట్ షార్ట్ సర్క్యూట్ వలన నిరుపేద కుటుంబమైన మిట్ట సుబ్బులు ఇల్లు కాలిపోయిన విషయం తెలుసుకున్న ఎన్.డి.సాల్మన్ బెంగళూరులో విధులు నిర్వహిస్తూ సహృదయంతో నిరుపేద కుటుంబము నకు ఎల్ఐసి ప్రసాదరావు ద్వారా రూ.10,000లు గురువారం అంద జేశారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడం గొప్ప భాగ్యమని అన్నారు.

## 18న మెగా జాబ్ మేళా



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో ఈ నెల 18న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కురిచేడు రోడ్డులోని పి.టి.ఎస్ కన్వెన్షన్‌లో జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. 2018 నుండి 2024 మధ్యలో ఉత్తీర్ణత సాధించిన వాళ్ళ అర్హులని తెలిపారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 25 కంపెనీలు పాల్గొననున్నట్లు సుమారు వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిపారు.

## విద్యుత్‌ను పునరుద్దరించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండా రెడ్డి పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మూడు రోజుల క్రితం గాలులకు విద్యుత్ స్తంభానికి ఉన్న విద్యుత్ తీగలు తెగి రోడ్డుపై నివాసాలపై పడ్డాయి. స్థానికులు సమాచారం అందించడ ంతో ప్రమాదం జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు సరఫరా నిలిపివేశారు. మూడు రోజుల నుంచి ఎస్సీ కాలనీ వాసు లు అంధకారంలో ఉన్నప్పటికీ అధికారలు విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేదనికాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముగ్గురు జూదరులు అరెస్ట్

కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి ఎస్సై టి.త్యాగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోనిలోని నేషనల్ హైవే పక్కన గల లారీ యూనియన్ ఆఫీసు ప్రాంతంలో పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై టి.త్యాగరాజు తెలిపారు. వారి వద్ద నుండి పేక ముక్కలు, 6050 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు .గ్రామాల్లో పేకాట, కోడి పందాలు, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వారి వివరాలను కనిగిరి పోలీసు వారికి తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.



## మంత్రి లోకేష్‌కు చెక్కు అందచేసిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుమేరకు కందుకూరు నియోజకవర్గ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం 2 లక్షల రూపాయల విరాళాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అందజేశారు.

## వరద బాధితులకు సిపిఐ రూ.25 వేలు విరాళం

మార్కాపురం, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితులకు సహాయార్థం భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) రూ.25 వేలు విరాళాలు సేకరించినట్లు నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూనే మరోవైపు తమ పార్టీ, ప్రజా సంఘాలు విపత్తు సమయంలో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. బాధితులకు అండగా జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో తాపీ మేస్త్రిల అసోసియేషన్ అధ్యక్షులు వై.రామిరెడ్డి, కరాటే మాస్టర్ మారంరెడ్డి శ్రీనివాస రెడ్డి, పూల సుబ్బయ్య కాలని కోయ శాఖ సహాయ కార్యదర్శి డి.అల్లురయ్య పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనంలో ఎస్‌టిఆర్ కుటుంబ సభ్యులు



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండలవాడు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని హనుమంతునిపాడు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి వారి సతీమణి రజిని, కుటుంబ సభ్యులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షం మండల ప్రజలపై ఉండాలని అందరూ ఆయురారోగ్యంగా పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలు అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. గురువారం వెలిగండ్ల మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని నీరు పారిశుధ్యం విద్యుత్తు వైద్యం సమస్యలను ఎమ్మెల్యే ఒకరి సమక్షంలో అధికార దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు. అధికారులు బాధ్యతతో ప్రతి మూడు నెలలకు జరుగు సర్వసభ్య సమావేశానికి తమ కు ఇచ్చిన సమస్యలపై పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గొంతే తిరుపతి మాట్లాడుతూ వెలిగండ్ల రెవిన్యూ పరిధిలోని 200 ఎకరాలు గ్రేడింగ్ ల్యాండ్‌ను అగ్రవర్ణాల వారు అక్రమంగా ఆక్రమించుకొని పశువుల మేతకు లేకుండా




ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వీటిని తక్షణమే శాస్త్ర సభ్యులు నివారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామణమాలక్ష్మమ్మ, జెడ్పిటిసి, సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు.



## వంగవీటిరంగా యూత్ ఫోర్స్ కబడ్డీ పోటీలు ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలకేంద్రమైన సీఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గురువారం ప్రకాశం, నెల్లూరు జిల్లాలస్థాయి కబడ్డీ పోటీలను స్థానిక యస్ఐ బి.ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములను క్రీడాకారులు సమానస్థాయిలో తీసుకోవాలని అంతేకాకుండా క్రీడలతో స్నేహపూర్వక సంబంధాలు మెరుగుపడతాయని అదేవిధంగా శారీరక మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని పట్టుదలకు పోకుండా సామరస్యంగా కబడ్డీ పోటీలను నిర్వహించుకోవాలని అన్నారు. ఈసందర్భంగా వంగవీటి మోహనరంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులను యస్ఐ అభినందించారు. వంగవీటి మోహనరంగా కబడ్డీ టోర్నమెంటుకు మొదటిబహుమతిగా రిషిక హోటల్, పిజియజమాని(బెంగుళూరు) సంగిశెట్టి శ్రీను 15,000 రెండవబహుమతిగా బోయినరాయుడు పిజి(చెన్నై) 10,000 మూడవ బహుమతిగా తోట నారాయణ నాయుడు అధ్య పిజి(బెంగుళూరు) ప్రథమ, ద్వితీయ, మూడవ బహుమతులకు షీల్డ్ దాతలు గాజుల నారాయణ, తోట అశోక్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దాత బొబ్బూరిశ్రీనివాసులు కుమారుడు మణికంఠ అందజేస్తున్నారు. కబడ్డీ పోటీల ప్రారంభంలో యస్ఐ ప్రేమ్ కుమార్, పట్టణానికి చెందిన పలువురు నాయకులు, రంగా యూత్ ఫోర్స్ అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం తీరని లోటు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరంలోటు అఖిలభారత భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకాల మరణం పార్టీ ఉద్యమానికి ఆల్ ఇండియా పార్టీ నిర్మాణానికి తీరని లోటని సిపిఎం హనుమంతునిపాడు మండల పార్టీ కార్యదర్శి బడుగు వెంకటేశ్వర్లు ప్రకటనలు తెలిపారు. ఏచూరి మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. కామ్రేడ్ ఏచూరి విద్యార్థి దశ నుండి ఇప్పటివరకు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మార్క్స ఆశయాలను భుజాన వేసుకొని కార్మిక వర్గం దోపిడీ నుండి విముక్తి కొరకు సమాజంలో అసమానతలు లేని నూతన సమాజం కొరకు భూస్వామ్య వ్యవస్థను పెకలించడం కొరకు లౌకిక వాదాన్ని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ కొరకు నిరంతరం కృషి చేశారని విదేశీ వామపక్ష ఉద్యమ అభివృద్ధికి అనేక సూచనలు సలహాలు చేయటంతో పాటు మంచి సంబంధాలు కొనసాగించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రకాశం జిల్లా ఉద్యమానికి ఆయన అనేక సందర్భాల్లో ప్రత్యక్ష పరిశీలకులుగా ఉన్నారని తెలిపారు. కామ్రేడ్ ఏచూరి మరణం సిపిఎం అభివృద్ధికి తీరని లోటు అని గుర్తు చేశారు.

## ఆర్థిక విషయాలతో నాకు సంబంధం లేదు

**- జడ్పిటిసి మారం వెంకట రెడ్డి**

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాజకీయాలు వేరు-బంధుత్వాలు వేరు అంతేకానీ తమ అల్లుడైనంత మాత్రాన అతను ఆర్థిక విషయాలకు సంబంధించి తన పేరును బయట పెట్టడం మంచిది కాదని జడ్పిటిసి మారం వెంకా రెడ్డి తెలిపారు. తన మేనల్లుడు నాగార్జున రెడ్డి రాయితీపై ట్రాక్టర్లను ఇప్పిస్తానని రైతుల నుండి డబ్బు వసూలు చేసి ప్రజలను మోసం చేయడంపై గురువారం ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన మేనల్లుడు నాగార్జున రెడ్డి ట్రాక్టర్ల విషయంలో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశాడన్న విషయం తనకు తెలియదని తెలిపారు. నాగార్జున రెడ్డి చేసిన పని తెలిసి నేను చాలా బాధపడ్డానని ఈ విషయంలో ప్రజలకు అన్యాయం జరగకుండా సాధ్యమైనంత వరకు న్యాయం చేస్తానని తెలిపారు. అంతేకానీ తన పేరును అడ్డంపెట్టుకుని రైతులను మోసగించాడని అభియోగాలు మోపడం సరి కాదన్నారు. ఎప్పుడు నుంచో తమ కుటుంబం రాజకీయాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు సొంత డబ్బుతోనే సేవ చేయడం జరిగిందని తెలిపారు ఎప్పుడు నేతలను కలిసిన ప్రజా సమస్యలపై చర్చించామేగాని తమ ఆర్థికంగా బలపడేందుకు రాజకీయాలను ఉపయోగించుకోలేదని తెలిపారు. ప్రజలు గుర్తించి తమ రాజకీయాలపై బురద చల్లడం సరికాదని అని తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి

**- ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ రమేష్**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తమ దృష్టికి వచ్చిన తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు మండల ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ రమేష్ తెలిపారు. ఇటీవల మండలంలోని బోయమడుగుల పంచాయతీ పరిధిలోని వెంకటాయచెరువు గ్రామంలో డీప్ బోరు మోటారు మరమ్మతులకు గురై తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు తమదృష్టికి తీసుకురావడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి లావణ్యకుమార్‌తో మాట్లాడి కొత్తగా మోటారు బిగించి గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ మండలంలో ముఖ్యంగా ప్రజలకు అవసరమైన తాగునీరు, అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టి సమస్యలను పరిష్క రిస్తున్నట్లు మండలం లోని అన్ని గ్రామపంచాయతీల ప్రజలు సమస్యలను తమదృష్టికి తీసుకురావాలని లేనిపక్షంలో సంబందిత ప్రజాప్రతినిధులు నాయకుల దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎఇ రమేష్ తెలిపారు. వెంకటాయచెరువు గ్రామప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించి నీటిని సరఫరా చేసినందుకు గ్రామస్థులు ఎఇ రమేష్, పంచాయతీ కార్యదర్శి లావణ్యకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు హాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు పిడి ఆనంద్ బెంజిమెన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్ వ్యాధిని నివారించేందుకు అవగాహన ముఖ్యమని అందరికీ తెలియజేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు మేనేజర్ కే విజయ్ కుమారి అధ్యక్షత వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాల ఐ.సి.టి.సి కౌన్సిలర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి నాలుగు రకాలుగా వ్యాపిస్తుందని ఆయన అన్నారు. అందులో సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల కలుషితమైన సూదులు చిరంజీవిల ద్వారా రక్త మార్పిడి ద్వారా హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు ఈ వ్యాధి వస్తుందని ఆయన అన్నారు హెచ్ఐవి వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై పూర్తిగా అవగాహన కలిగే విధంగా పలు ఆరోగ్య సూత్రాలు శ్రీనివాస్ వివరించారు. ఈ సదస్సుకు పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది డి.సుబ్బయ్య, సువర్ణ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు, ఊయల సేవ

వేటపాలెం, మేజర్‌న్యూస్: వినాయక చవితి పర్వదిన సందర్భంగా మండలంలోని పందిళ్ళపల్లి పాతూరులోని పోతురాజు శిలవద్ద ఏర్పాటు చేసినటువంటి వినాయక మందిరం వద్ద ఐదవ రోజు బుధవారం పసుపులేటి సురేష్, అరుణ దేవి, వెంకట సాయి తరుణ్ ఉదయం గణపతికి నైవేద్యం, వడపప్పు, పానకం, మొదలగు తీర్థప్రసాదాలు సమర్పించడం జరిగింది. సాయంత్రం 8 గంటలకు స్వామివారికి పాగడ దండ చెన్నకేశవులు భార్య, విష్ణు ప్రియ, శివ ప్రియ కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు, స్టీల్ ప్లేట్ బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పందలపల్లి శాంతినికేతన్ మహిళా మండల అధ్యక్షురాలు గుమ్మడి సుశీల కమిటీ సభ్యులు అయినటువంటి తిరుమల పెద్ద శ్రీనివాసరావు, తిరుమల చిన్న శ్రీనివాసరావు,





మహిళలు విరివిగా పాల్గొన్నారు.

## సిపిఎం నేత సీతారాం ఏచూరికి నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ నాయకులు డికెఎం రఫీ అధ్యక్షతన గురువారం సాయంత్రం సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయ కులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపియుడబ్లూజే జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒద్దుల వీరా రెడ్డిలు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎంలో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను చేసిన నేత అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు.

## విద్యార్థులకు జూనియర్ ఛాంబర్ ప్రతిభా పురస్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జూనియర్ ఛాంబర్ వారోత్స వాల్లో భాగంగా 4వరోజు ప్రతిభా పురస్కారం అవార్డుల ప్రధానం జరిగింది. ముఖ్యతిథిగా బ్రిలియంట్ కంప్యూటర్ చైర్మన్ న్యామతుల్లా పాల్గొన్నారు. ఈ సభకి జూనియర్ అధ్యక్షులు కె వరుణ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ వారోత్స వాల చైర్మన్ శబరి పి నాయర్, జూనియర్ జాంబర్ వారోత్సవాల కార్యదర్శి సాత్విక్ రాజ్, కో చైర్మన్ గంధం బాలకృష్ణ, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు లెవెన్ కె.వి ఫీడర్ నిర్వహణ మరమత్తు పనుల నిమిత్తం దాని పరిధిలోని మద్దిపాడు సీతారాంపురం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ. చెన్నారెడ్డి తెలిపారు సదర విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## విద్యుత్ వినియోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు విద్యుత్ వినియోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి అని దాని ద్వారా విద్యుత్ ప్రమాదాల భారిన పడకుండా ఉంటారు అని ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె.వి.జి సత్యనారా యణ గారు ప్రజలను అభ్యర్థిచారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టి పాటి రవి గారు మంత్రిగా భాద్యతలు స్వీకరించిన నాటినుండి విద్యుత్ ప్రమాదాల మీద ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు ఒక పక్క నిత్యం విద్యుత్ శాఖకు ప్రమాదాలను అరికట్టుటకు ఆదే శాలు ఇస్తూ మరోపక్క నష్టపరిహారం భాదితులకు త్వరిత గతిన అందేవిధంగా చెర్యలు చేపట్టుతున్నారు అన్ని ఎస్. ఈ గారు తెలిపారు. వాటిఫలితంగా గతంలో పోలిస్తే జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి అని అలాగే ఎప్పటిదాగా జిల్లాలో విద్యుత్ ప్రమాదాల భాదితులకు 30,00,000 అందిచాము అన్ని ఎస్.ఈ గారు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీనివాసులుకు సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా జి.సి.స్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న కోటపాటి శ్రీనివాసులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నందుకు గాను యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆటోరియంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఎం.మస్తాన్ నాయక్, ఎం.ఈ.ఓ-2 మార్కాపురం ఎం.ఈ.ఓ. బి.రాం దాస్ నాయక్, త్రిపురాంతకం ఎం.ఈ.ఓ. తులసి మల్లికార్జున నాయక్, యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి. పి.ప్రభాకర్ మాట్లాడుతూ 19సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా విధులను నిర్వర్తిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన కోటపాటి శ్రీనివాసులుకు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకోవడం ఉపాధ్యాయ వృత్తికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ అధ్యక్షులు మోద్దు నాగేశ్వరావు, గౌరవ అధ్యక్షులు మందగిరి వర్ధన్, రామకృష్ణ నాయక్, షేక్.షరీఫ్, జి.చిన్న ధర్మనాయక్, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నారాయణరెడ్డి, ఆర్.సి.కోట హెడ్మాస్టర్ మహంత్ నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు, మహిళ ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.

# తీరు మార్చుకోని డాక్టర్ భాషాను సస్పెండ్ చేయాల్సిందే: నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రిమ్స్ ఎమర్జెన్సీ క్యాజువాలిటీలో భార్య డాక్టర్ నజ్మా డ్యూటీని ఆమె భర్త భాషా నిర్వర్తిస్తున్నారని సూపర్నెంట్ దుర్గాదేవికి ఫిర్యాదు చేసినా, తీరు మార్చుకోని డాక్టర్ భాషాను సస్పెండ్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన దళితుడు కొప్పుల రామయ్య శవ పంచనామాకు హాజరయ్యేందుకు గురు వారం రిమ్‌కు వెళ్లిన దళిత నేత నీలం నాగేంద్ర, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్యలకు రిమ్స్‌లో ఉన్న మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డాక్టర్ బాషా క్యాజువాలిటీలో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గురువారం కూడా విధులు నిర్వర్తించడాన్ని గుర్తించి అక్కడికి వెళ్లిన దళిత సంఘాలను, మీడియా ప్రతినిధులను గమనించి డాక్టర్ బాషా ఎమర్జెన్సీ క్యాజువాలిటీ వార్డు నుంచి అదృ శ్యం అయిపోయారు. అరగంట తరువాత భార్యను, చంటి బిడ్డను తీసుకొని హాస్పిటల్‌కి వచ్చారు. దళిత సంఘాలను, మీడియాను గమనించి తన బిడ్డకు ఫీడింగ్ ఇచ్చేందుకు ఇంటికి వెళ్లానని డాక్టర్ నజ్మా తెలిపారు. రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవికి కూడా చెప్పే ఇంటికి వెళ్ళానన్నారు. రిమ్స్ క్యాజువాలిటీ వార్డులో డ్యూటీ






డాక్టర్లకు ప్రత్యేకంగా రూములు ఉన్నాయని, ఐఏఎస్, ఐపీఎస్ లుగా పనిచేసిన మహిళలు కూడా ప్రసూతి అనంతరం విధులు నిర్వర్తించారని, ఇళ్ల దగ్గర కూర్చొని భర్తలు చేత ఉద్యోగాలు చేయించలేదని నాగేంద్ర సమాధానం ఇచ్చారు. ఇబ్బంది అయితే సెలవు పెట్టుకోండి, అంతేగాని ఎమర్జెన్సీ వార్డులో 16 గంటల పాటు ఒకే డాక్టర్ విధులు నిర్వర్తిస్తే, పేషెంట్ల భద్రతకు హామీ ఎవరని నాగేంద్ర ప్రశ్నించారు. మీ మీద మాకు ఎలాంటి నెగిటివ్ ఒపీనియన్ లేదు, మేము ఎదుర్కొంటున్న సమస్య మీ భర్త తోనే అని నాగేంద్ర ఆమెకు స్పష్టత ఇచ్చారు. అనంతరం నీలం నాగేంద్ర మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్స్ వ్యవస్థను బలహీనపరిచేలా ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్లతో కుమ్మక్కయిన డాక్టర్ బాషా ప్రభుత్వ హాస్పిటల్స్ కు వచ్చే పేషంట్లను ప్రైవేట్ హాస్పిటల్స్ కు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందనేం దుకు మక్కెన వర కుమార్, దమ్ము నరసింహ కుమా ర్, గోగులమూడి నాగేంద్రమ్మ ఘటనలు ఉదాహరణ అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్ ఒంగోలు రిమ్స్‌ను సందర్శించాలని, దళితుల పట్ల కొనసాగుతున్న వివక్షతను అడ్డుకోవాలని, ప్రైవేట్ హాస్పి టల్స్‌లో చేరాలని పేషంట్లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, డాక్టర్ బాషాను సస్పెండ్ చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాకుమాను రవి పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఏచూరి మరణం దేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఎం జాతీయ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి (72) మరణం భారతదేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏచూరి మృతికి సిపిఐ ప్రకాశం జిల్లా సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగు ఇంట పుట్టిన ఏచూరి విద్యార్థి దశలోనే విద్యలో అత్యుత్తమ స్థాయిలో నిలవడంతో పాటుగా వామపక్ష విద్యార్థి సంఘంలో చురుకైన పాత్రను పోషించారు. అంచలంచెలుగా ఎదిగి సిపిఎంలో కీలక స్థాయికి ఎదిగారన్నారు. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ (మాక్సిస్ట్)కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కింది. ఇక 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. పార్లమెంటు దృష్టికి ఎన్నో సమస్యలను తీసుకుచ్చి మంచి గుర్తింపును పొందారు.



2006లో బిజినెస్ అడ్వైజరీ కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. 2011లో తిరిగి రాజ్యసభకు తిరిగి ఎన్నికయ్యారు. 2012లో వ్యవసాయ కమిటీ ఛైర్మన్‌గా సేవలందిం చారు. 2015, ఏప్రిల్ 19న విశాఖ పట్నంలో జరిగిన సీపీఐ(ఎం) 21వ కాంగ్రెస్‌లో పార్టీకి ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏచూరి ఎన్నికయ్యారు. అలాగే ఆ ఏడాది బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించింది. భారత్‌లో గణతంత్ర వేడుకల సందర్భంగా బరాక్ ఒబామా ముఖ్య అతిథిగా రావడాన్ని వ్యతిరేకించారు. ఇస్లాం ఛాందసవాదం పెరగడానికి అమెరికానే కారణమని ఏచూరి విమర్శించేవారు. ప్రపంచంపై అమెరికా పెత్తనపు ధోరణికి పాల్పడుతోందని ఆరోపిస్తుండేవారు. అలాగే మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సీఏఏ, ఎన్ఆర్‌సీ చట్టాలను కూడా సీతారం ఏచూరి తీవ్రంగా వ్యతిరేకించారు. బీజేపీ దేశంలో మత విద్వేషాన్ని పెంచుతోందని విమర్శలు చేసేవారు. అలాగే జమ్మూ, కాశ్మీర్‌లో ఆర్టికల్ 370, 35 ఏ రద్దును కూడా ఆయన వ్యతిరేకించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో విజయవాడలోని వరద బాధితులకు సహాయార్థకంగా సుమారు 5 లక్షల విలువ చేసే నిత్యవసరాల సరుకులను పంపిణీ చేయనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.పద్మ తెలిపారు. గురు వారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పద్మ మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా విజయవాడలోని దాదాపు రెండు లక్షల మంది ప్రజలు నిరాశ్రయులైనారన్నారు. వారికి మానవతా దృక్పథం తో ఆదుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గం భావించి, విరాళాల రూపంలో నిత్యవసర సరుకులను సేకరించి, రేపు వారికి అందజేయునట్లు తెలిపారు. ఇప్పటికే అనేకమంది విరాళాల రూపంలో సీఎం రిలీఫ్ ఫండ్ కి నిధులు ఇస్తున్నారని, మా సంఘం తరపున నేరుగా వరద బాధితులకు నిత్యవసరాల సరుకులను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు విష్ణు ప్రభుత్వం వెంటనే స్పందించి



చనిపోయిన మృతులకు పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, ఇండ్లు కూలిపోయిన వారికి సొంత ఇల్లు కట్టించాలని, సర్వం కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఇతోధికంగా ఆదుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల మహిళా సంఘం జిల్లా నాయకులు ఎన్. వేణి, సిహెచ్.పద్మ, అమ్మాజీ, ఎస్. శ్రావణి, ఎస్. మణి, వై. ఆదిలక్ష్మి, వై. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లికోడును అరికట్టుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వరిలో వచ్చే ఉల్లికోడును అరి కట్టుకోకపోతే పంట దిగుబడులు తగ్గుతాయని వ్యవ సాయ అధికారి ఎండి ఫరూక్ రైతులకు సూచించారు. మండలంలోని సింగన్నపా లెంలో ఈ క్రాప్ నమోదును ఏవో పరిశీ లించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసా య సహాయకులు టీ.బాల వెంకయ్య, ఐసి ఆర్పి ఏ.చం ద్రలీల, రైతులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరనిలోటు

దర్శి, మేజర్‌న్యూస్: సిపియం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని సిపియం దరిశి నియో జకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. గురు వారం సాయంత్రం సుందరయ్య భవనంలో ఆయన మృతి సంతాప చూచకంగా చిత్రపటానికి సీనియర్ నాయకులు గోగు వెంకయ్య పూలమాలలు వేయగా, నాయకులు నివాళులు అర్పించారు. రంగారావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్ధి దశ నుంచే వామపక్ష సంఘాలలో చురుకుగా పనిచేసి డిల్లీ జె.ఎన్.యులో ఎకానామిక్స్ గోల్డ్ మెడలిస్టుగా చదివి ఎనికలలో గెలిచి అధ్యక్షుడిగా ఎన్నికై ఎస్.ఎఫ్.ఐకి పతిష్టమైన పునాధి వేశారని, 2 సార్లు రాజ్యసభకి ఎనికై ప్రజల సమస్యలు , ప్రభుత్వ రంగం



ప్రాధాన్యత , రాజ్యాంగం విధానాలు తదితర సమస్యలపై పార్లమెం టు లో అయన ప్రసంగాలకు ఉత్తమ పార్లమెంటేరి యన్ అవార్డు అందుకున్నారని, పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి 3 సార్లు ఎనికై అత్యంత్య కీలమైన సమయంలో పార్టీని సమర్ధవంతంగా ముందుకు నడిపి ంచారని, కేంద్రంలో యు.పి.ఎ 1 ప్రభుత్వం ఏర్పాటు లో కీలక భూమిక పోసించారని గుర్తుచేశారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన 50 సంవత్సరాలకు పైగా ప్రజా జీవితంలో కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజల పక్షాన పోరాడారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే సిపియం కార్యకర్తల మన అందరి కర్తవ్యమని, ఆయన చూపిన బాటలో నడుస్తామని నివాళులు అర్పించారు. నాయకులు సందు వెంకటే శ్వరరావు, గోగు వెంకయ్య, ఈమని నాగేశ్వరరావు, ఉప్పు నారాయణ, కె.వి.పిచ్చయ్య, రంగనాయకులు, అంజిబాబు, రామ్ కోటిరెడ్డి, షేక్ కాలే బాషా పాల్గొని నివాళులు అర్పించారు.